REGD: NO H 18 విడిప్రతి 0-20 పై. 14-5-65 శుక్రవారం

ఉదయాచలము

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 19

సత్యవీడు నెల్లూరుకుబదలీ?

మద్రాసురాష్ట్రంనుండి విడదీయబడి చిత్తూరుజిల్లాలో కలవబడిన సత్యవీడు తాలూకాను నెల్లూరుజిల్లాకు బదలీచేయుటకు ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. నెల్లూరుజిల్లాలోని కందుకూరుడివిజన్‌ను క్రొత్తగా ఏర్పడబోయేజిల్లాకు కలుపుతున్నదృష్ట్యా, సత్యవీడును నెల్లూరుకు మార్చేట్లున్నది.

ఇదే జరిగితే స్వంతజిల్లాలో ఒక నియోజకవర్గం దొరికిందికదా అని మన ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి అందరికంటే ఆనందపడవతులవుతారేమో!

మైసూరులోవలె పోటీకాంగ్రెస్

త్వరలో అసంతృప్తకాంగ్రెస్‌వాదుల సదస్సు?

(మా హైదరాబాదు విలేఖరి)

ఆదివారం జరిగిన రెండు శాసనసభా ఉపఎన్నికల్లోను కాంగ్రెసు విజయం, ముఖ్యంగా వేమూరు నియోజకవర్గంలో విజయం ప్రస్తుత ప్రదేశకాంగ్రెసుకు గర్వకారణములేనని నిస్సందేహంగా చెప్పవచ్చును.

హిందుపురం నియోజకవర్గంనుంచి, అనంతపురంజిల్లాలో కాంగ్రెసు పుట్టమానికి మూలపురుషుల్లో ఒకరైన కల్లూరు సుబ్బారావుగారు, గత జనరల్ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. అనాడు స్వతంత్ర అభ్యర్థి స్వర్గీయ రామకృష్ణారెడ్డిగారు విజయం చెందడానికి కారణం ఇప్పుడు అధికారంలో వున్నముఖ్యులు, సుబ్బారావుగారికి వ్యతిరేకంగా పనిచేయడమేనని వేరే చెప్పనక్కరలేదు. ఈసారి తామే

హైదరాబాదు లేఖ
మా విలేఖరి

సుబ్బారావుగారి అభ్యర్థిత్వాన్ని ఆమోదింపచేసి కనుక వారిని గెలిపించవలసిన బాధ్యతనుకూడా స్వీకరించవలసివచ్చింది. ఆ బాధ్యతను, అయనకు వ్యతిరేకంగా పనిచేసేవారికి మద్దతు ఇవ్వకపోవడం రూపంలో నిర్వర్తించారు. దిగులా కృషంతా సుబ్బారావుగానే చేసుకున్నారు.

వేమూరులోమాత్రం మొదటినుంచి ప్రదేశకాంగ్రెసు నాయకత్వానికి విజయావకాశాలు స్వల్పంగానే కనిపించాయి. మంత్రి అలపాటి ఎన్నికలకుముందు, దాదాపు వాలుగువారాల ముందు అక్కడికివెళ్ళి మకాం వేశారు. అనియోజకవర్గంలో కల్లూరి చంద్రమౌళిగారికి న్యాయంగా బాలా వలుకుబడి వుంది. పైగా అయన ప్రభుత్వంపైన ప్రజల మనస్తత్వాలను రేకెత్తించగల సమన్వయైన-భద్రాద్రి రామాలయానికి సంబంధించి సమన్వయైన- శాసనసభ్యునికి స్వచ్ఛందంగా రాజీనామానిచ్చి, తమత్యాగనిరతిని ప్రదర్శించారు. ఈ పరిస్థితిలో కాంగ్రెసు అభ్యర్థికి అయన బలం వుండదని నాయకత్వానికి తెలుసు. అందుకే గుంటూరు జిల్లాలో సీనియరు కాంగ్రెసు వాదుల్లో ఒకరైన శరణురామస్వామిచౌదరిగారిని అభ్యర్థిగా నిర్ణయించారు. స్వతంత్రపార్టీకి చెందిన ప్రత్యర్థికి చంద్రమౌళిగారి మద్దతు వ్యక్తిగతంగా లభించిందని చెప్పడానికి వీల్లేదు కాని ఇతరులు, ముఖ్యంగా స్థానికంగా అలపాటి బ్రహ్మానందరెడ్డి వర్గానికి వ్యతిరేకులైనవారి సహాయమతనికుండినదని చెప్పవచ్చును. వీరి కాంగ్రెసు వ్యతిరేకత సామాన్యమైనదికాదని చెప్పడానికి, రామస్వామిచౌదరిగారు కేవలం 488 ఓట్ల మెజారిటీతో గెలవడమే ఆధారం. పోటీకూడా బాలా తీవ్రంగాను ముమ్మరంగాను జరిగింది. నియోజకవర్గంలోని మొత్తం 52,544 ఓటర్లలో, 50,849 మంది ఎన్నికలో పాల్గొని ఓట్లువేశారు. ఏ నియోజకవర్గంలోనైనా ఇంత అధికశాతంఓట్లు వేయడం, అందులో ఇవ ఎన్నికలో, బాలా అరుదు.

స్థానిక కాంగ్రెసువాదుల్లో ఒకవర్గం, కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిందని ప్రదేశకాంగ్రెసు అధ్యక్షుడు తిమ్మారెడ్డిగారు, అలపాటి బహిరంగంగా ఆరోపించారు. మరి ఈ విషయంలో దర్యాప్తులాంటిది ఏమైనాజరిపించి ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటారో లేదో యింకా తెలియలేదు.

ఇలాంటి క్రమశిక్షణాచర్యలు తీసుకున్నా, వాటికున్న విలువ రానురాను క్షీణించిపోతున్నది. అది యెలావున్నా, ఏ మారు నియోజకవర్గం ఉపయెన్నిక ఫలితంగానో లేక కారణంగానో, రాష్ట్ర రాజకీయాల్లో కొత్తపరిస్థితి ఏర్పడవచ్చును. ఈనాటి కాంగ్రెసులో "కాంగ్రెసు మనస్తత్వం" "సంప్రదాయం" పూర్తిగా లోపించాయని కల్లూరి చంద్రమౌళిగారు అదివరకే బహిరంగంగా తమ అభిప్రాయాన్ని ప్రకటించారు. ఇది ప్రస్తుతం అధికారంలో

—కొరవ 10.వ పేటిలో

క్రొత్తజిల్లాకు కేంద్రంగా ఒంగోలును చేయాలె!

డాక్టరు నారాయణ ప్రభృతుల ప్రకటన

క్రొత్తగా ఏర్పడబోవుజిల్లాకు అన్నిసౌకర్యాలుకల ఒంగోలును కేంద్రం చేయవలసిందని; దీనికి ప్రజోద్యమం అనివార్యంకాకూడదని శాసనసభ్యుడు డాక్టరు వి. వి. ఎల్. నారాయణ; ఒంగోలు న్యాయవాది శ్రీ బత్తుల నత్యనారాయణగారలు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు.

మాకుతెలియడంలో క్రొత్తజిల్లాఏర్పాటుచేయుటకు మంత్రివర్గంనిర్ణయించిందని; ఈ నిర్మాణం 1967 ఎన్నికలకు ఒక సంవత్సరంముందే పూర్తి అవుతుందని; ఈ జిల్లా కేంద్రం విషయంమాత్రం యింతవరకు ప్రస్తావనకు రాలేదని, ముఖ్యమంత్రిగారుకూడా అప్రస్తుతీనుకరాలేదని; మంత్రివర్గ మరుసమావేశంలో దీని విషయమైకూడా నిర్ణయం జరుగవచ్చునని నమ్మకంగా తెలుస్తున్నది. ఆమోదింపబడుతుందోలేదోకాని, ఈక్రొత్తజిల్లాలో చేర్చబడే నెల్లూరుజిల్లా భాగాలకు సంబంధించి ఒక క్రొత్తసూచనకూడా జరిగిందని తెలుస్తున్నది.

డాక్టరు నారాయణ

శాసనసభ్యులు డాక్టరు వి.వి.ఎల్. నారాయణ యీ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు.

ముఖ్యమంత్రిగారు శాసనసభలో కొత్తజిల్లావొకటి యేర్పరిచే ప్రస్తావనలేదని వొకవైపుచెప్పు; మరోవైపు నవ్వడిలేకుండా రిజిస్ట్రేషన్, వెటరినరీ జిల్లాశాఖలు కొన్నింటికి నరసారావుపేట కార్యాలయస్థానంగా చేస్తూ నరసారావుపేటజిల్లా కేంద్రం పెట్టాలనే సూచనకు బలంచేకూర్చుతున్నారు. ఎవ్వడో రాబోయే కొత్తజిల్లాకు నరసారావుపేటను కేంద్రంగా ఎన్నికచేసేందుకు యిప్పటినుంచే యీ యేర్పాట్లు.

నిజానికి గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని కొన్నిప్రాంతాలనుకల్పి ఒంగోలుకేంద్రంగా జిల్లాయేర్పరచడమనేది బాలాకాలంక్రితమే జరగవల్సింది. ఇందుకు అభ్యంతరం వుండడానికి వీలులేదు. ఒంగోలు ఆధిక్యతగురించి చెప్పాలంటే ఎన్నోవున్నవి.

అదీగాక నరసారావుపేటజిల్లా కేంద్రమైతే రెండు జిల్లా స్థానాలకు 20 మైళ్ళు వుంటుంది. ఒంగోలునుకాదని నర్సారావు

—కొరవ 10.వ పేటిలో

రామగుండం పవర్ పథకం

నమ్మశక్యంకాని ధర్మతేజ ప్రతిపాదన

(మా హైదరాబాదు విలేఖరి)

"ప్రభుత్వం ప్రణాళికా లక్ష్యాలను పాడించలేకపోతూంటే పారుడుగా మనమేంచేయగలం?"—ఈ ప్రశ్నకు సమాధానంగానే నేను రామగుండంవద్ద 200 మెగావాట్ల థర్మల్ పవర్‌స్టేషను నిర్మించియిస్తానని ప్రభుత్వానికి చెప్పాను. ప్రభుత్వంవద్ద యింతపెద్ద విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడానికి ప్రస్తుతం తగిన నిధులు లేవు; ఆ నిధులు అరువురూపంలోనే సేకరిస్తాను; ప్రభుత్వానికి ఏ లాంటి ఖర్చు లేకుండా ముందు నేనే పవర్‌స్టేషన్ను నా పెట్టుబడితో నెలకొల్పి, ఎలెక్ట్రిసిటీ బోర్డుకిస్తాను; అది పనిప్రారంభించి డబ్బు సంపాదించ వారంభించిన పీదాదినాటి నుంచి దఫాలవారిగా 5 శాతం వడ్డీతో దాని నిర్మాణానికైన ఖర్చును ఎలెక్ట్రిసిటీ బోర్డువారు చెల్లించవచ్చును"—డాక్టర్ జయంతి ధర్మతేజ-ఈవిధంగా తమ రామ

—కొరవ 10.వ పేటిలో

మీరు చెప్పింది నిజమేనండి

అబ్బ! ఎంత అందముగా వున్నాయండి.

డెనారస్ చీరెలు - పట్టోలా చీరలు - ప్యారిస్ ప్రింట్సు - కంచి కతాన్సు, ఒకటేమిటండి - ఇంకా ఎన్నో సరికొత్త రకములు - రోజురోజుకు అప్‌టుడేట్‌గా వున్నాయండి - వెలలు బాలా సరసమండి. వెళ్ళి చూడవలసిందేగాని చెప్పనలవిగాదండి.

ఏమండోయ్, మరి మీరుకూడ తప్పక వెళ్ళండి

శ్రీ సీతాలక్ష్మీ హాలు

ఫ్యాన్సీ క్లాత్‌మర్చంట్సు (సిల్మల కాపీ ఎదురుగా)

ట్రంకురోడ్డు (ఫోన్ : 568) నెల్లూరు

నీడలు తేలే గదులు .....

..... నోరూరే రుచులు!

మద్రాసులో మీ బసకు - భోజనానికి

హోటల్ ఆనంద్

67, సర్ ఉస్మాన్‌రోడ్డు - మద్రాసు-17.

(మాంబళం బస్‌స్టాండు ఎదురుగా)

అధునాతన సౌకర్యాలతో కూడిన గదులు - మీ అభిరుచులకు అనుగుణమైన కాఖాహార మాంసాహార భోజన వసతులు - అందుబాటు ప్రదేశము - ఆరోగ్యకరమైన వాతావరణము

ఒక్కసారి విచ్చేయండి

కేతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,

ప్రొప్రయిటరు.

ఫోన్ : 41586.

లక్ష్మీ స్టోర్సు

(రమణవిలాస్ ప్రక్కన)

ట్రంకురోడ్డు — నెల్లూరు.

చిన్న పిల్లలకు చూడముచ్చటను - హాయినిగొల్పే - పిల్లలకు చిరునవ్వు లొలికించే స్ప్రింగు చిన్న మోటారుకార్లు వివిధ రకములైన జంత్ర మంత్ర బొమ్మలున్నవి - ఒకసారి విచ్చేసి పిల్లలకు హాయినిగొల్పే వస్తువులను కొనిచ్చి, వారి సంతోషం తమ సంతోషమని భావించే తల్లులారా? తండ్రులారా? రండి! విచ్చేయండి. ప్రోత్సహించండి.

ఇట్లు, మీ అభిమానస్టోర్సు

ప్రొ॥ పి. సుబ్బారెడ్డి.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు దర్గామిట్టలో వార్డు నెం. 24 రు డోర్ నెం. 398 రు గల ఇల్లు (బొటుబొస్ తోట) కట్టుబడి షుమారు 40 అంకణములు ఖాళీస్థలము షుమారు 240 అంకణములు ప్రస్తుతం అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుఆఫీసు వున్నది.

వలయువారు ఈ క్రింది వారితో మాట్లాడవచ్చును.

డి. సి. రాఘవయ్య,

ఆర్యవైద్యం - (కోమల లాడ్జి ఎదురు)

అత్తితోట అగ్రహారం - నెల్లూరు,

అంగడికొట్లు అమ్మబడును.

*

నెల్లూరు చిన్నబజారులో 13-వ వార్డు లోని డోర్ నెం. 318 రు; పెద్దబజారులో 18-వ వార్డులోని డోర్ నెం. 459 రు గల అంగడికొట్లు అమ్మబడును. కావలసినవారు వి. సరస్వతిబాయ్ (కామాటివీధి - నెల్లూరు) గారివల్ల వివరములు తెలుసుకొనవచ్చును.

పి. స్వర్ణలత.

రైసుమిల్లు అమ్మబడును

(బుజబుజనెల్లూరులో)

మదరాసురోడ్డులో

*

9 అంకణముల రాతికట్టడము, రేకుల షెడ్డు, యూజామాదు ఇంజను, H. P. 20 నెం. 1 రు హల్లరు, నెం. 1 రు పిండి హల్లరు, 5 సెంట్లు స్థలము అమ్మబడును.

తిపలపూడి నరసింహం,

9/78, సుబేదారుపేట - నెల్లూరు.



జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు వైశాఖ శుద్ధ చతుర్దశి శుక్రవారం 14-5-1965

అదృష్టజాతకుడు అబ్దుల్లా!

ఏవిధంగానైనా షేక్ అబ్దుల్లా అదృష్టజాతకుడు. లేకుంటే తాను భారతీయుణ్ణని పేర్కొనకపోయినా అతని మక్కా యాత్రకు ప్రభుత్వంఅనుమతించివుండదు; ఒక్క మక్కాయేకాకుండా తానుతిరగనెంచిన దేశాలన్నీ తిరుగనిచ్చివుండదు, ఎవ్వరికీ కల్గించని విదేశీమారక సౌకర్యాన్ని కల్గించివుండదు; విదేశాలలో భారతదేశం పట్ల విద్వేషవదారాన్ని, పాకిస్థాన్‌పట్ల పక్షపాతవైఖరిని అవలంబించి, కడకు పరమశత్రువైన చైనా ప్రధానిని కలుసుకొని దేశద్రోహానికి పాల్పడితే, అతని పాస్‌పోర్టు గడువును ఏప్రెల్ ఆఖరు వరకు పరిమితపరచి, దానినీ అతను లెక్కపెట్టకుండా మే 8 తేది స్వదేశాగమనంచేస్తే సహించివుండదు; అతనివల్ల, అతని సహచరులవల్ల కాశ్మీరుకు, తద్వారా దేశానికి వుపద్రవం సంభవించకుండా నిర్బంధాలు విధించదలిస్తే, అరెస్టుచేసి ఏదోవాక జైల్లోకుక్కకుండా విలాస శీతలప్రదేశమైన వుదకమండలానికి పంపివుండదు; పంపినా, ఆ నగర హద్దులలో స్వేచ్ఛగా తిరిగే అవకాశాన్ని కల్గించివుండదు. ఇదంతా అబ్దుల్లా అదృష్టంగాక మరేమంటారు?

అతివాద కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ నంబూద్రిపాదు అబ్దుల్లాకిచ్చిన ప్రత్యేక సౌకర్యాలు, మర్యాదలుచూచి ఈర్ష్య చెందాడంటే అసహజమేమీకాదు. అతివాద కమ్యూనిస్టుల భక్తిప్రపత్తులు ఒక శత్రుదేశంతోనే. అబ్దుల్లా సంబంధబాంధవ్యాలు రెండు శత్రుదేశాలతో, మళ్లీమాట్లాడితే మనకు విహితంకాని అన్ని దేశాలతో! అలాంటప్పుడు అబ్దుల్లాకంటే తామేమీ ఎక్కువ దేశద్రోహానికి పాల్పడినామని నంబూద్రిపాద్ ప్రశ్నిస్తే తప్పేముంది?

అబ్దుల్లాను నిర్బంధించడంలో లాల్‌బహదూర్ ప్రభుత్వం ఎంతో వుచితంగా వ్యవహరించింది. దేశీయ వ్యవహారాలలో తానవలంబిస్తున్న దృఢవైఖరిని రుజువు చేసుకున్నది. మరేప్రభుత్వమన్నా అయితే అబ్దుల్లాను యీమాత్రం మర్యాదగానైనా చూచివుండదు. ప్రభుత్వంమీద ధ్వజమెత్తడంతప్ప, ఒక్క మంచిమాట అని ఎరుగని రామమనోహరలోహియా ఈ విషయంలో భారతప్రభుత్వ దక్షను వేనోళ్ల కొనియాడారంటేనే, అబ్దుల్లా అరెస్టు ఎంత ప్రజాభిమతానుగుణమైందో విశదమవుతుంది. పార్లమెంటు ముక్తకంఠంతో అబ్దుల్లా అరెస్టును సమర్థించింది. కాశ్మీరులో అబ్దుల్లా అనుయాయులు కొంత అహాయిత్యంచేసినా, పాకిస్థాన్ నాయకులు ఆక్రోశం వెళ్ళగ్రక్కినా, వాటిని లక్ష్యపెట్టవలసిన అవసరంలేదు. కాశ్మీరులో అబ్దుల్లా అనుయాయులు తోక వెళ్ళబెట్టితే, తెగకోయడంలో సాదిక్ ప్రభుత్వానికి భారతప్రభుత్వం చేదోడు వాదోడుకావడం అవసరం.

కొట్టుకచే అనుమతి నిరాకరింపబడి, మారుపేరుతో కావలా పోలీసును మధ్య పరచి నిర్బంధంలోవున్న అబ్దుల్లాను ఒక బ్రిటిష్ పాత్రికేయుడు కలుసుకోగలిగాడంటే, అసలు మనపోలీస్ అబ్దుల్లాను జాగ్రత్తగా కావలాకాయగలదా

[illegible] వారం వింతేవిశేషాలు

యుద్ధవిరమణ ఒప్పందం జరగకుండానే, కచ్‌లో యుద్ధం ఆగిపోయింది. అప్రకటితంగా ప్రారంభమైన యుద్ధం కాబట్టి, అప్రకటితంగానే నిల్చిపోయింది. బైర్‌బెట్, పాయింట్ 84-కేంద్రాలను ఆక్రమించుకున్న పాకిస్థాన్ అంతటితో సరిపెట్టుకుని కూర్చున్నది. పోయిన కేంద్రాలను పోగొట్టుకోగా, భారతరక్షణ దళాలు ముందుకుపోవడంమానేసి, తుపాకులు క్రిందపడవేసినవి. కచ్‌రాణా ప్రాంతాన్ని ముంచివేసిన అరేబియా సముద్రపు నీరుతగ్గి, రాకపోకలకు యోగ్యమైనపుడు నవంబరులో ఏమిజరుగబోతుందో చెప్పలేము.

ఢిల్లీవిషయజ్ఞులు చెప్పడం పాకిస్థాన్ తోకముడుచుకోడానికి కారణం అమెరికా ఒత్తిడే ప్రధానమంటారు. తమ బాంబులను, ఆయుధాలను పాకిస్థాన్ యిండియామీద ప్రయోగించినందుకు తాము ఏమీచేసింది, అమెరికాప్రకటించుకోగలిగితే, అమెరికాకంటే తమకు ఆప్తమిత్రులులేరని భారతీయులు ప్రశంసించక తప్పదని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నాడు. పాకిస్థాన్ ఒక్కసారి దల్లబడడం చూస్తే, అంతరంగికంగా అమెరికా, బ్రిటన్లు ఏదో చేసినట్లేవుంది. ఇండియా తమను యింకోచోట దెబ్బతీస్తుందేమోననే భయం కూడా పాకిస్థాన్‌కు లేకపోలేదంటారు. ఇప్పటి పరిస్థితి యిది: కచ్‌రాణ్ ప్రాంతంలో భారతసైన్యంకాని, పోలీస్‌కాని లేకుండాపోవాలె; ఇదివరకు భూభాగతగాదా వున్నట్లు భారతప్రభుత్వం ఒప్పుకోవాలె; అప్పుడే బ్రిటిష్‌ప్రధాని యుద్ధవిరమణ ప్రతిపాదనల కంగీకరించగలం—అంటుంది పాకిస్థాన్. మేము సైన్యాన్ని పంపబోము; కాని యిదివరకటినుండి మామూలుగావున్న పోలీస్ వుండితీరుతుంది. సరిహద్దు తగదాఅంటే సరేగాని భూభాగం వివాదం అంటే సంప్రతింపులే లేవు—అని ఖచ్చితంగా అంటారు భారతప్రధాని. కచ్‌కథ యిక్కడ నిల్చిపోయివుంది.

మనకు ఏసమస్య వుత్పన్నమైనా రావణాసురుని కాష్ఠంకాకుండా పోవడం లేదు. కాశ్మీర్, చైనా...పరంపరలో కచ్ కూడా చేరబోయింది!

' ' '

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సోవియట్ ప్రభుత్వాధిపతులతో సంప్రతింపులకుగాను 12 తేది బయలుదేరి రష్యాకు పోయారు. మాస్కోలో వారికి అఖండమైనసన్మానంలభించింది. పత్రికలన్నీ బొమ్మలతో శాస్త్రిగారిని పరిచయంజేస్తూ మొదటిపుటలో ప్రకటించాయి. శాస్త్రిగారి ఈతొలి రష్యాపర్యటన మంచిసమయంలో

అనే సందేహం కలుగుతున్నది. యిది యిప్పుడు చిన్నవిషయంగానే కనుపిస్తుంది; కాని యీ అజాగ్రత్త పెద్ద వుపద్రవానికి దారితీయవచ్చు. అందువల్ల ప్రభుత్వం వేయికళ్లతో కనిపెట్టి వుండడం అవసరం. ఇలాంటి లోపాలవల్ల మన సమర్థత విదేశాలలో సైతం ప్రశ్నార్థకమవుతుంది.

అబ్దుల్లా అరెస్టు ఆధారంగా పాకిస్థాన్ బైట పెద్దగొడవచేయ ప్రయత్నించవచ్చు. కాశ్మీర్‌లో పాకిస్థాన్ ఏజంట్లు, అబ్దుల్లా అనుచరులు కల్లోలం కల్గించుటకు పూనుకోవచ్చు. వీటన్నిటిని సకాలంలో సముచిత విధంగా ఎదుర్కొనుటకు భారతప్రభుత్వం సిద్ధంగావున్నదనే తలుస్తాము. కాశ్మీర్ సమస్య ఏవిధంగా అయితే శాశ్వతంగా పరిష్కారమైపోయిందని భావిస్తున్నామో, అబ్దుల్లా అధ్యాయం కూడా పునరావృతం కాకుండావుండాలె.

— —

జరుగుతున్నది.

' ' '

మహబూబాబాదు పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. సురేందర్‌రెడ్డి 1 లక్ష 17 వేల ఓట్ల మెజారిటీతో అఖండవిజయం పొందాడు. ఇప్పటివరకు జయించెందింది రెష్టకమ్యూనిస్టు అభ్యర్థి. ఆంధ్రలో కమ్యూనిస్టులకు పుట్టగతులు లేవని ఇటీవలి రెండు వుపఎన్నికలుచాటుతున్నాయి.

' ' '

మనప్రభుత్వం ఆందోళనచేయందే, రైల్వే నావంచే, ప్రాయోపవేశాలువూనందేయేపనీ చేయదు. రాజమండ్రిలో ప్రజాందోళన ప్రబ్బరిల్లినతర్వాత కాని గోదావరిమీద రైలు-రోడ్డుబ్రిడ్జి కలిపికట్టుటకు కేంద్రం సమ్మతించలేకపోయింది. ఎట్లనయితేనేమి ప్రజాందోళన ఫలించింది.

' ' '

పార్లమెంటు సోషలిస్టుసభ్యుడు మధులిమాయే స్పీకర్‌మీదనేపంజాబ్ హైకోర్టులో ఒక రిట్ పిటిషన్ దాఖలుచేశారు. తాను ప్రతిపాదించిన ఒకబిల్ శీర్షానాన్ని స్పీకరు అనుమతించకపోవడం అన్యాయమని అతని వాదన. స్పీకరు యిలాంటి కోర్టువ్యవహారాలకు అతీతుడని పార్లమెంటు చెప్పింది. ఇలావున్నాయి అతివాదులనుకునేవారి అనుచితచేష్టలు.

' ' '

అబ్దుల్లా, అఫ్జల్‌బేగ్ నిర్బంధం పర్యవసానంగా శ్రీనగర్‌లో జరిగిన అల్లర్లలో పోలీస్‌కాల్పులవల్ల ఆరుమంది మరణించారు. అబ్దుల్లా అనుచరుల అహాయిత్యాలు పూర్తిగా అణచబడినవి. శ్రీనగర్ యిప్పుడు ప్రశాంతంగావుంది.

' ' '

ఎందరో మహానుభావులు! లోగడ చదువుసంధ్యలులేనివ్యక్తి ఇంజనీరుగా పనిచేస్తుంటే పట్టుకున్నారు. మధ్యం మొదలియార్ అనే బహుకా తర్ఫ్‌ఫారం గ్రాడ్యుయేటు ఎం. బి., బి. ఎస్. డాక్టరుగా పదేళ్లు పనిజేసినతర్వాత పట్టుకోబోతే పరారు చిత్తగించాడు. ఇప్పుడు ఆర్. వి. నరసింహంగా, డాక్టరు రామచంద్రరావుగా సమయానుకూలంగా పేర్లు వుపయోగిస్తూ దగాజేస్తుండిన పాత అంతర్జాతీయ మోసగాణ్ణి హైదరాబాదు స్పెషల్‌పోలీస్ పట్టివేసింది.

— —

జనవాణి

సంజీవిని మించిన జవాన్!

ఒక పాఠశాలను తనపేర పెడతామంటే వద్దన్న అనం సంజీవరెడ్డిని (చూ. 'జమీన్‌రైతు' 30-4.65) ప్రశంసించారు. బాగానేవుంది. ఐతే యిది వినవయ్యా, విను. 17-వ ఏప్రెల్, సరిహద్దున పాక్ తుపాకి గుండ్లకు గురియై ధైర్యస్థైర్యాలతో పోరాడిన ఒక సైనికునికి ట్రాన్సిస్టర్ రేడియోను పంజాబ్ ముఖ్యమంత్రి బహూకరించాడు: 'వద్దండీ, క్షమించండి, నా విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాను-అంతకంటే విశేషమేమీలేదు-దయచేసి ఈ బహూకృతిని నాకియ్యకండి!' అని ఆజవాన్ సమాధానమిచ్చాడు— (ఖాదీ గ్రామోద్యోగ అయోగ వారపత్రిక, 'జాగృతి' ఆంగ్లం 29 తేది ఏప్రెల్ 1965).

—ఒక చదువరి.

కవికోకిల

రామిరెడ్డిగారి రచనలలో నాకు ప్రియమైనదీ-అత్యంత ప్రియమైనదీ – ఆయన వ్రాసిన జాతీయగేయం. సుబ్రహ్మణ్య భారతి రచించిన 'వాళ్గ వాళ్గ భారత సముదాయం వాళ్గ వాళ్గ' అనే గేయాన్ని తమిళనాట బాలబాలికలందరికీ నేర్పిస్తున్నారు. జోహారు, జోహార్ భారతమాతా! జోహార్, జోహార్, జోహార్!– అనే గేయాన్ని తెలుగునాట బాలబాలికలందరు కంఠపాఠం ఎందుకు చేయరాదు? ఈ గేయానికి పోల్చదగినది రవీంద్రుని జనగణమన గానంతప్ప మరొకటి లేదనుకొంటాము. దానిని (బెంగాలీ అంశాలతో) దేశమంతా గాను చేయగల్గినట్లే, దీనిని (తెలుగు అంశాలతో) అఖిలభారతంలోను గానం చేయవచ్చును. కనీసం తెలుగువారెక్కడున్నా, దేశంలో, ఈ గేయాన్ని పాడుకుని గర్వించగలరు. ఆఖరు చరణంలో మాత్రం 'గర్జిత దాన్యభరంబునుమాన్చి' అనే పదాలను, మార్చడానికి అధికారం కలిగినవారు మార్చవలసి వుంటుంది-అది (దాన్యం) పోయిందిగనక!

గేయం

జోహార, జోహార భారతమాతా!
జోహార్, జోహార్ జోహార్!
భారత శుభవిభుత్తల వతమున
సంచరింపు నీ రథము
నీ మృదు వీణాగాన ప్రబుద్ధము
నిత్యము మా మనము ।జో।
ప్రత్యూష లక్ష్మీ మకుటమణిప్రభ
బాసె దమోగణము
నీ పదపంకజ నూపురఝుంకృతి
నిద్రా విరహితము జనము ।జో।
విప్లవ ఝంఝూవిచలిత జీవన
వీచి నికాయమున
స్థిర విజయోదువ కర్ణధారణము
సేయుమ శౌర్యమున ।జో।
ముకుళితహస్తులు నీ ప్రియపుత్రులు
మోదదృష్టి గనుము
నీ కరుణామృత నిర్ఝరపూరము
నింపుమమ్మ సతము ।జో।
నీ పద పీఠిని ప్రాణసుమంబులు
నిల్పి భజించెదము
గర్జిత దాన్యభారంబును మాన్పి
సుఖంబులు మాకిడుము ।జో।

' ' '

బి. యన్. రెడ్డిగారి స్మృతులవలెనే (చూ. జమీన్‌రైతు 24-4-65) ఈ రచయిత కవికోకిల స్మరణ మధురమైనది. 'తగినవేషంబు-తను దానపోగడుకొనమి' అనే వాక్యానికి రూపకల్పనయే కీ. శే. రామిరెడ్డి.

మహాకవులు కావడం సులభంగాదని ఎరుగుదుము; కాని, అంతవారైనపిదప కూడా అనేకులు మంచిమనుష్యులు అనే పేరును తెచ్చుకోవడంలేదు లోకంలో. రామిరెడ్డి ఎంత రచయితో అంత మంచివారు.

రాబోవు ఏక ప్రపంచసీమలో ఉత్తమపౌరుడుగా రాణించదగినవ్యక్తి మన రామిరెడ్డిగారు.

'పానశాల'యే ఆయన ఔన్నత్యాన్ని మనకు చాటగలదు. అందలి అనువాదం, అంతకుముందటి పీఠిక – రెండూకలిసి ఆయన ప్రావీణ్యాన్ని సంపూర్ణం చేసినవి. నాకుతెలిసి మరొక మహత్తరమైన పీఠిక యిటువంటిది కీ. శే. కిశోరిలాల్ మష్రూవాలా 'గాంధితో ఒక నాస్తికుడు' అనే గ్రంథానికి వ్రాసినది! మన కత్యంత సన్ని

—తొరవ 10 వ పేజీలో



పంచాయతీరాజ్యశాఖామాత్యులు డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యగారు – గత 29 తేది నెల్లూరుజిల్లా మల్లాంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నూతన భవనానికి ప్రమేళోత్సవంజరుపుట. చిత్రంలో కుడిపైపునున్నవ్యక్తి గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి.

లోకసంచారి

★ అమెరికా బాహ్యంవలన కంబోడియా కూడా చైనాబుట్టలో పడింది

★ అమెరికా–రష్యాలు అంతరంగికంగా ఒక ఒప్పందానికి రావాలె – ఏమిటది?

★ విమోచనం ఒకప్పుడు మంత్రతుల్యం– ఇప్పుడు కొందరికది విషతుల్యం–

★ మారిషియస్ ప్రజల వింతవైఖరి

రష్యా–అమెరికాల సహయోగంలేనిది వియత్నాం గాని మరేవిషయమన్నాగాని పరిష్కారంకాదని మేమన్నవుడు, చదువరులకొక సంశయం కలుగవచ్చును: 'రష్యా కలిసి రావద్దా? కలిసి రావడానికి దానికేమి అవసరం?' ఇందుకు సమాధానంగా యిది వినండి: కృశ్చేవ్ థియరీ అయినాసుకాని సోవియట్ రష్యా నీతిలో మార్పురాలేదు; శాంతి, సహజీవనాలలో దాని విశ్వాసం మునుపటివలెనే వున్నది. చైనా వర్ధతియుద్ధానికి నిందించినది. అది లెనిన్ లేక కృశ్చేవ్ విధానాలకు మారం; హిట్లర్ దుష్టనీతికి నమీపం· శాంతి, సహజీవనాలలో సోవియట్ విశ్వాసాన్ని శంకించిన వారు రష్యావెళ్ళిరూచి, అక్కడ పిటిపిచయమై ఆరిగే ప్రచారం విస్తారంగా వున్నదని, నిజమైనదని తెలుసుకున్నారు. ఆ ప్రజలను ఏ నియంతకూడా యుద్ధం వైపుకు త్రిప్పలేడు. చైనానియంతలు, మూఢాళ్ళు ముప్పుటగా హిట్లర్ వలె, యుద్ధం ప్రజాకోటికి బొన్నత్యాన్ని తెగలదని మానవాళిని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు – రాజాజీ (స్వరాజ్య–1 మే 1965).

• • •

వియత్నాం పరిష్కారానికి కంబోడియా మార్గంకూడా మాయమైపోయింది. చైనా కంబోడియాను బుట్టలో వేసుకున్నది. ఇందుకు అమెరికా బాహ్యమే ముఖ్యకారణమని చెప్పవచ్చును.

కాంబోడియా 'పాలకుడు' ఎటువంటివాడో అందరికీతెలుసును. నిజంగా తటస్థంగావుండి, ప్రజల అదరాభిమానాలకు పాత్రుడై రాజ్యంచేస్తున్నాడితడు. కమ్యూనిజం అతడికిపడదు. కాని అమెరికా చెప్పుచేతల్లో అనలే వుండడు. స్వతంత్రుడు. అభిమాని. స్వార్థం లేనివాడు.

ఈ కంబోడియాకు నమీపానవున్న దక్షిణ వియత్నాం–థాయ్‌లాండ్ సీమలతో సరిహద్దు తగాదాలు కొన్నిరగిలినవి. పైగా కంబోడియా రాజ్యానికి విరోధులైనవారు ఈ సీమల ప్రోత్సాహం పొందుతున్నారని కంబోడియా భావించింది.

ఈ రెండు రాజ్యాలు అమెరికా హితవును కాదనవు. అందువలన, వాటికీ–కంబోడియాకు గల తగాదాలను అమెరికా తీర్మానించివుంటే సరిపోయేది. అవశ్యం జనకొలదీ. విసుగుపుట్టి,కంబోడియా చైనా వైపుకు మరలినాడు. ఈ మహావకాశాన్ని చైనా వినియోగించుకొని, కంబోడియాను వుసిగొల్పింది.

పర్యవసానం: అమెరికాతో రాజ్య సంబంధాలమీద కంబోడియా తెంచుకున్నది.

• • •

కీమవికర్తవ్యం? వియత్నాంలో మిలిటరీ చర్య తనకు యిష్టమై చేయడంలేదని రాజకీయ పరిష్కారం శీఘ్రమే సాధ్యంకావడంలో తానూ సహాయపడడానికిసిద్ధంగా వున్నానని జాన్సన్ చెబుతూనేవున్నాడు.

ఇంత దూరాన ఈ యుద్ధం మనకు దేనికి?; అదీగాక ఇందువల్ల దక్షిణ వియత్నాంలోని వియత్‌కాంగ్ గెరిల్లాలశక్తి క్షీణించిపోతుందా?–అని అమెరికాలో కొందరు ప్రశ్నిస్తున్నారు.

ఈ సమయంలో రాజీపర్చలకు డీగాల్ కూడా దొరకడు. యూరప్‌లోనే అతడు పేచీకోరైనాడు. కాని ఫ్రెంచి, రష్యా విదేశాంగమంత్రులు తలపెట్టిన సమాధాన యత్నాలు సఫలమైతే కావచ్చును.

• • •

వియత్నాం ముగియకముందే డొమినికాలో రణ ఆరంభమైనది. క్యూబా ప్రాంతంలో వున్నదీసీమ. కడకు దాని వలెనే యిదీ అవుతుందేమోనని భయపడి జాన్సన్ ముందుగా జాగ్రత్తవడినట్లు ప్రకటించాడు.

లాటిన్ అమెరికా రాజ్యాల పజనకొన్ని రాజ్యాల కమిటీ ఆ సీమలో వ్యవహారాన్ని పరిశీలన చేయడానికి వూనుకున్నది.

డొమినికావంటి సీమలలో అమెరికన్లకు పెద్ద ప్రతిష్ఠలేదు. ఈ పరిస్థితిని తొలగించడానికి 'అభివృద్ధికై కలయిక' అనే పేరుతో అమెరికా ఒక పెద్ద ప్రయత్నం చేసింది, చేస్తున్నది. కాని దాని ఫలితం మిలిటరీ రౌడీలకు దక్కేట్లున్నదిగాని వాస్తవమైన ప్రజాస్వామ్యనేతలకు అందేట్లులేదు.

ఈ ప్రాంతంలో అమెరికాను ఎదుర్కునేనమన్యలవంటివి తూర్పుయూరప్‌లో రష్యాను ఎదుర్కుంటున్నవి. ఉదా: రుమేనియా, బల్గేరియా,పూర్వం హంగరీ,తూర్పు జర్మనీ, పోలాండు-ఇవన్నీ 'తన' సీమలు గనక రష్యా నిర్దాక్షిణ్యంగా విద్రోహాన్ని అణుస్తుంది; వీలుగాకుంటే, కేవలం చేయి జారిపోకుండా పరిస్థితిని కాపాడుకుంటుంది.

అందువలన, సహజీవనార్థం ఈరెండు రాజ్యాలు అంతరంగికంగా ఒక ఒప్పందానికి రావలసి వుంటుంది. 'సీకు డొమినికాలు, క్యూబాలు–నాకు రుమేనియాలు, పోలాండులు తప్పవు. దావున అక్కడనేనుగాని, ఇక్కడ సీవుగాని కల్పించుకోవద్దు.' –ఇదీ ఒప్పందపు సారాంశం.

ఇదివరకటట్టుగాక యిది వుభయులకు కంటకమే. ఎందుకంటే కమ్యూనిజంలో నుండి విమోచనంపొందేవారికి తోడ్పడడం తన ధర్మమని అమెరికా, కామ్యూనిస్టేతర వర్గాలనుండి (తాత్కాలికంగా ఆ లీగ రాజ్యాలుతప్ప–ఇక్కడ అందోళనమాత్రం వుంటుంది) విమోచనానికి పాటుపడేవారికి తోడ్పడడం తన ధర్మమని రష్యా భావించినవి. కాని, ఇది సాగేపనికాదని తేలింది.

ఐతే శీతల యుద్ధమనేది యేడ్చిందిగనుక ఈ ప్రాంతంలో గొడవరాగానే వారూ, ఆ ప్రాంతంలో గొడవరాగానే వీరూ ప్రపంచమంతా బాం–బాం వేస్తారు. దీనితోకూడా వారికి విసుగుపుట్టివుంటుంది.

గాలిని, అభిప్రాయాలను లోనికిరాకుండాజేయడం ఎవరితరంగాదు.

• • •

విమోచనమంటే జ్ఞానోదయం వచ్చింది ఒకప్పుడు విమోచనం మంత్రతుల్యం ఇప్పుడు కొందరికది విషతుల్యం! ఈవోద్య మేమిటంటారా, వినండి.

—కొరవ 8-వ పేజీలో

చారం... చారం...

దేశద్రిమ్మరి

* మావో చిత్రాన్ని వూరేగించినవారిలో మార్పు? ఇది సత్యమా, స్వప్నమా?
* నాజీ జర్మనీ రష్యావల్ల నాశనమైంది– చైనాతోకలిసి పాక్ నాశనమవుతుంది!
* జాతీయ ప్రభుత్వం అంటే...

దొంగలుబడిన ఆరునెలలకు తుక్కలు మొరిగినవి. నిజం యీ మాట. ఇంకా సంశయమంటే ఇది వినండి. 1962 లో చైనా దండయాత్ర జరిపింది. 1965 లో దేశభక్తిప్రకటన జరిగింది. సాక్ష్యం:–త్రివేండ్రం (కేరళ) ఏప్రిల్ 30, మాన్యంత ఏలేఖరినుంది– ఒక లెఫ్ట్ కమ్యూనిస్టునాయకుడు నిన్నయిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగించెను. దేశంమీదికి చైనా, రష్యా, పాకిస్తాన్ – ఏ విదేశీ రాజ్యంవైపునుంచి దండయాత్ర వచ్చినా దేశరక్షణలో కామెవ్వరికీ వెనుదీయమని అయనవల్కెను – 'హిందూ' 1965 మే ఒకటవతేదీ.

• • •

ఐతే, ఈ నాయకునికీ, ఈ పార్టీని నందాలసవేసే మరొక నాయకుడికి నందా నర్టిఫికేట్లు ముట్టినవి. నర్టిఫికేట్ తాత్పర్యం: 'వీరు చైనా మనుషులుకారు.'

కాకుంటే, వీరి అనుచరులనేతలు యెట్రాయినవారు చైనామనుషులు? వారిని జైలులోవుంచిన కారణమదేగదా, నందా కథనంప్రకారం?

ఆగందరగోళం అట్లావుంచండి. ప్రస్తుత పరిస్థితిలో సెంబూద్రిపాద్ వీమంటాడు? ఆ పత్రికద్వారానే, ఆ వృత్తాంత భాగంలోనే అదీవున్నది: 'ఇండియాము క్రిందికిత్రోయడానికి, చైనా పాకిస్తాన్‌తో షరికైనది. ఇది తప్ప. కడ తదితర ప్రాంతాలలో పాకిస్తాన్ అక్రమప్రవేశం వలన చైనా–పాక్ కలయిక తెలిసిపోతున్నది. ప్రభుత్వం తగినరక్షణచర్యలతో బందోబస్తుచేయవలెను.'

ఈ వాక్యావళిని, ఒక్క పొల్లులేకుండా లెవ్వకమ్యూనిస్టుపార్టీ ఆమోదింది ప్రచురించవలెను. అప్పుడు ఈపార్టీ దేశభక్తిని గూర్చి ఆలోచించవచ్చును.

—కొరవ 7 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్

స్వతంత్రపార్టీ
తృతీయ మహాసభలు

జూన్ 6, 7 తేదీలయందు నెల్లూరులో

రాజాజీ, ఆచార్య రంగా, మానాని, దయాభాయ్‌పటేల్ (సర్దార్ వల్లభభాయ్‌పటేల్‌గారి కుమారులు) యస్. వంతేకర్, సర్దార్ బుద్ధసింగ్ నాగోకే తదితర నాయకులు పాల్గొనెదరు.

—ఆహ్వాన సంఘము - నెల్లూరు.

కె. సి. చారిటీస్‌ఫండ్ లాటరీ (బరంపురం)

డ్రా: 30–4–65 తేదిజరిగిన బహుమతుల ముఖ్యసంక్షిప్త ఫలితములు

మొదటి ప్రైజు రూ. 70,000 లు బి. నెం SL 4847 వంజాబ్
2-వ ప్రైజు రూ. 15,000 లు బి. నెం. RI 5233 బిహార్
3-వ ప్రైజు రూ. 5,000 లు బి. నెం. PN 6731 ఉత్తరప్రదేశ్
రెండు ప్రయిజులు ఒక్కొక్కటి రూ. 1,000 చొప్పున బి. నెం. LF 4123 ఉత్తరప్రదేశ్ :: DO 4551 ప. బెంగాల్–మరియు రూ. 500 లు మొత్తం 20 బహుమతులు రూ. 20 ల వరకు పంపబడినవి.

మరోఅవకాశం "డ్రా" తేది 29–8–65

మరో గొప్ప అవకాశము! గొప్ప ప్రయిజులు!!
ఈ తరుణం మీదేకావచ్చు! త్వరపడుడు!!

బారాబతి రాఫిల్ 11–వ. 'డ్రా' 27–6–65

(ఓరిస్సా ప్రభుత్వముచే ఆమోదింపబడిన లాటరీ)

గ్యారంటీ ప్రయిజుల మొత్తం	టిక్కెట్టు చందా రూ. 1/-
Rs. 3,71,690	18 టిక్కెట్లు ఫారం రూ. 12/- లు
మొదటి ప్రయిజులు	2-వ ప్రయిజులు రూ. 27,500 చొప్పున
Rs. 1,10,000	3-వ ప్రయిజులు రూ. 13,750 చొప్పున
	4-వ ప్రయిజులు రూ. 5,500 చొప్పున

మరియు రూ. 2,750; 1,100; 550; 275; 110; 55/- ల వివిధతరగతుల గ్యారంటీ విజేత ప్రయిజులుగలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు పేరు, పిలానెముల పూర్తి వివరములతో మణియార్డరు యీ దిగువ అడ్రసుకు పంపుడు.

పూర్తివివరములకు:- అశోకరైజు డిస్ట్రిబ్యూటరు:- Code No. 123

N. V. ఆచారి – "శ్రీనివాస్ ట్రస్ట్"

ట్రంకురోడ్డు (ఆఫీసు టౌకాలు దక్షిణపుగేటువీధిలో) నెల్లూరు (A.P.)

రిఫ్రిజిరేటర్ అమ్మబడును

హిమాలగ్ 2.8 cft. AC/DC రిఫ్రిజిరేటరు క్రొత్తదే అమ్మబడును.

Addvt. Box No. 144,
జమీ్ందారైతు – నెల్లూరు.

ట్రంకురోడ్డుమీద ఒక సాధారణ దృశ్యం!

ఇటీవల కావలిపాడు – వెంకటాచలం మధ్య రెండులారీలు ఢీకొని ఒకటి పల్టీ కొట్టింది. ఇందులో ఒకటి పి. పి. కె., ఇంకొకటి పి. పి. ఉ. ప్రాణనష్టంలేదు. ఇలాంటిప్రమాదాలు నిత్యం జరుగుతూనే వున్నవి. ట్రంకురోడ్డుమీద ఈ దృశ్యాలు సర్వసాధారణమైపోయాయి. ఈ ప్రమాదాల నివారణకు మార్గంలేదా?



పామూరులో ఇండ్లకు స్థలములు

మా విలము నిబంధనల ననుసరించి 17-6-1965 తేది మొదలు బహిరంగ వేలముద్వారా విక్రయించబడును. బహు అనుకూలమగు వ్రవేశములు. త్వరపడుడు.

C. S. C. Ltd.,
(Under Liquidation)
Pamur, Nellore Dt.

పెద్దాపురం ప్రిన్సిపల్ డి॥ ముం॥ కోర్టులో

O. S. No. 176 of 1958.

E. P. No 58 of 1964.

అవంది శేషారావు —వాది.

(1) అవంది వీర్రాజు
(2) యా. వీరరాఘవులు —ప్రతివాద్దు.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులు ప్రైకోర్టులో 8-6-1965 తేది వగలు 11 గంటలనుండి యాలము కాబడును. వివరములు కోర్టు వాజరుగారి ఆఫీసులో తెలుసుకొనవలెను.

— షెడ్యూలు —

తూర్పు గోదావరి డి॥ దామర్లకోట నబు డి॥ లో వేరిన చినబ్రహ్మదేవం గ్రామంలో వ్యతివాదులు తాలూకు:-

నర్వేనెం.	యట్లు	యట్లు.
1. 295	3-93 లో [తూ] వైపు	1-00
2. 293	0-68 పూరా	0-68
3. 147	0-45 పూరా	0-45
4. 294/2	1-03 పూరా	1-03
	—కుల్లుః- యట్లు	3-16

1-వ ప్రతికి హద్దులుః-

[తూ] వ్యతివాద్దు తాః బూములు కర్ర యములు పొందిన కంచుమర్తి కొండల రావుగారి తాః బూములు [వు] అవంటి రాజన్నగారి తాః భూమి [వ] అవంటి దొరయ్యగారిభూమి [ద] కంచుమర్తి శ్రీరాములు వగైరాల భూమి.

2-వ ప్రతిః- దిబొ గ్రామములో నర్వే నె. 126 రు గ్రామకంఠంలో వ్యతివాదులు తాలూకు కొటియాకు - పెంకు కలసివున్న యిల్లుకు హద్దులు - కొలగబములుః-[తూ] అవంటి అమ్మిరాజు వశువులదొడ్డి గ. 40 లు [వు] చెరువుగట్టు గ. 40 లు [వ] నీల కంటి రామారావు, అవంటి దొరయ్య, కంచుమర్తి బుల్లిరాజుగార్ల తాలూకు యిళ్ళ దొడ్డి గ. 40 లు [ద] రాజపిది గ. 40 లు

3-వ ప్రతిః- దిబొ గ్రామములో నర్వే నె. 126 రు గ్రామకంఠంలోని, నివేశన స్థలంకు హద్దులుః- [తూ] అవంటి అమ్మిరాజు వశువులదొడ్డి గ. 20 లు [వు] 5-వ ప్రతియిల్లు గ. 20 లు [వ] కంచుమర్తి పిరన్న తాలిదొడ్డి గ. 20 లు [వ] రాజపిది గ. 20 లు.

4-వ ప్రతిః- దిబొ గ్రామంలో తాలి నివేశన స్థలంకు హద్దులుః- [తూ] రాజపిది గ. 30 లు [వు] కొప్పిశెట్టి లోకయ్య, కొప్పిశెట్టి అప్పారావు వగైరాల తాలూకు యిల్లు గ. 24 లు [వ] కొప్పిశెట్టి నర్తిరాజు తాలినివేశన స్థలం గ. 30 లు [ద] వుంత గ. 24 లు. నదరు హద్దుల మధ్యస్తమైన 7 ప్రకులున్నూ, అందలి నానావిధ ఫలపుష్పములు, పారుదల మార్గములు, యాజమెంటు హక్కులు, తలువులు, ద్వార బంధములు, ప్రైవేట్ వగైరాలు నహా.

—సి. వి. నారాయణరావు,
వాదిఅడ్వకేటు.



★ రాపూరుసమితిలోని అన్నిపంచాయతీలలో నూరుశాతం పన్నుల వసూలు
★ జిల్లాలో 416 పంచాయతీలముందంజ
★ మనుబోలులో పేద ఆదర్శదాత
★ కనిగిరి మార్కెటింగుసొసైటీ గిడ్డంగి
★ సూళ్ళూరుపేట గర్ల్స్ మిడిల్ స్కూలు అక్కంపేటవద్ద బాలిక దుర్మరణం -
★ పేడూరులోకూడా సిమెంటు దగా!

పన్నుల వసూలులో రాపూరు సమితి జిల్లాలో ఫస్ట్!

నూటికినూరుపాళ్లు వన్నులు వసూలు చేయడంలో రాపూరునమితిజిల్లాలో మొదటిదిగా నిలుస్తుంది. ఆనమితిలోని 47 పంచాయతీలు ఒక్కటైనా బకాయిలేకుండా వన్నులు వసూలుచేసి, అర్థికంగా వెనుకబడినా ఆదర్శంలో మొదటగా నిల్చినవి.

1963-64 లో జిల్లాలోమొత్తం 1056 పంచాయతీలుండే, అందులో నోబిప్రైడ్, అంటే మేజరుపంచాయతీలు 16. ఇందులో 2 పంచాయతీలు (అల్లూరు, పొదిలి); మైనర్‌పంచాయతీలలో 116 వన్నులు నూటికినూరుపాళ్లు వసూలు చేశాయట. 1964-65 లో పంచాయతీలమొత్తంసంఖ్య మారకపోయినా (1056) మేజరుపంచాయతీలు, నోబిప్రైడ్ పంచాయతీలుమాత్రం 16 నుండి 29 కు పెరిగాయి. ఈ 29 లో 7 పంచాయతీలు (అల్లూరు, పొదిలి, కోట, ఈదూరు, రాపూరు, కోడూరు, అత్మకూరు), 416 మైనర్‌పంచాయతీలు వన్నులు చిల్లిగవ్వ నిల్వలేకుండా వసూలు చేయగలిగాయట.

పంచాయతీలమధ్య ఈ పోటీ ఆరోగ్యకరమైనదే; ప్రోత్సహించదగినది. ఈ వన్నుల వసూలు బాబాపోటీల ప్రోత్సాహం, జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ పి. వి. రమణారెడ్డిగారినుండి, వారిక్రింది అధికార్లనుండి లభిస్తున్నట్లున్నది. రమణారెడ్డి పంచాయతిపాలనలో న్యాయదృష్టి కలవాడు. నిష్పాక్షికత, నిజాయితీల అధికారి. అంచువల్లనే పంచాయతీల పాలనను కూడా సమర్థవంతము చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించదగిన పంచాయితీల సంఖ్యను పెంచుతున్నారు.

ఈ సంవత్సరం ఇందుకూరుపేట, కోట, పడుగుపాడు, కొడవలూరు, విడవలూరు, పెంజమూరు, దర్శి, కురిచేడు, కోడూరు, ఈదూరు, ముత్తుకూరు, యల్లాయపాళెం పంచాయతీలనుకూడా నోటిపై చేకారట. అంటే యివికూడా మేజరు పంచాయతీలైన వన్నమాట.

పంచాయితీలు మంచిమార్గంలో నడచుటకు ప్రోత్సహిస్తున్న జిల్లాపంచాయితి ఆఫీసరు శ్రీ రమణారెడ్డిని, తదితర పంచాయితి శాఖోద్యోగులను; రాపూరు నమితిలోని 47 మంది పంచాయతీఅధ్యక్షులను, నమితి అధ్యక్షుడు శ్రీ ఆదినారాయణరెడ్డిని అభినందిస్తున్నాము. పొదిలి వరునగా చాల సంవత్సరాలనుండి వన్నుల వసూలులో రికార్డునృష్టిస్తున్నది. అల్లూరు రెండేళ్లనుండి అవరునలో చేరుతున్నది. వీటిని ప్రత్యేకంగా బహూకరించండి, గౌరవించండి; మరింత ప్రోత్సాహకరంగా వుంటుంది.

మనుబోలు పేదదాత

ఉన్నవాడు రెండు లక్షలిచ్చేదానకంటే, పేదవాడు రెండురూపాయలివ్వడం గొప్ప అంటాను నేను. పెద్ద పెద్ద గుప్తదానాలకంటే, ఆకలితో వాకిటికి వచ్చినవానికి పట్టెడన్నం పెట్టడంలోనే మానవత సార్థకత వెదుకుతుందంటానునేను. అట్టని పెద్ద మొత్తాలు ధర్మకార్యాలకు యిచ్చే వుదారులను త్రోసివేయడంకాదు; పేదదాతల ప్రశస్తిని పేర్కొనడమే నా వుద్దేశ్యం.

ఆమధ్య తాటివర్తిలో రోగగ్రస్తుడైన ఒక యువకుడు తనకున్నది ఒక మంచి వసికియిద్ది, తన జన్మ సార్థకమైనదనే సంతృప్తితో నిశ్చింతగా కండ్లుమూశాడు. ఇప్పుడు మనుబోలులో కలికి వెంకురెడ్డి అనే యువరుడు అనారోగ్యంతో జీవితం మీద ఆశ లేశమైనా లేకపోగా, హైస్కూలు కమిటీవారినిపిలిచి, వారిచేతికి రూ 2,000 లు యిచ్చి, స్కూలు అభివృద్ధికి వెచ్చించమని చెప్పాడట. ఎంత వితరణశీలి ఈ వెంకురెడ్డి! అతనికున్న ఆకొద్దిపాటి నంపత్తు ఎంత సార్థకత చెందింది! ఔదార్యగుణం, పొదుపువ్యయం, నమ్మద్ధి పూర్వజన్మసుకృతాలు, భగవత్ప్రసాదితాలు ఇంత ఆదర్శవంతమైన మార్గాన్నుపదిన వెంకురెడ్డిని హైస్కూలు కమిటీవారేకాదు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంగన్నశెట్టే కాదు, మేమూ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. వెంకురెడ్డి పరిపూర్ణ ఆరోగ్యవంతుడగుగాక!

కనిగిరి వార్తలు

కనిగిరి కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ గిడ్డంగిభవనానికి, సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు 7 తేది ప్రారంభోత్సవం జరిపారు. ఈ నందర్భంలో జరిగిన నభకు జి. వ. చేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు అధ్యక్షత వహించారు. మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ వి. వి. కొండయ్య అహూతులకు స్వాగతం చెప్పారు.

నమితి అధ్యక్షుడు శ్రీ వర్రా వెంకయ్యనాయుడు, కాననసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డి, భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ వి. రామనుబ్బారెడ్డిగారలు ప్రవస్యసించారు. నహకార నంస్థలను నిజాయితీగా నిర్వహించి, నిజమైన సేవతో ప్రజాభిమానానికి పాత్రులుకావాలని శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రబోధించారు. శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రనంగిస్తూ కనిగిరి యువకుల ఐకమత్యాన్ని ప్రశంసించారు. ఈ ఐక్యత వల్లనే 20 వేల రూపాయల పంచాయతి భవనము, 25 వేల రూపాయల సొసైటీ భవనము నిర్మించుకున్నారని; మంచినీటి పథకం మంజూరైందని, బాలికల హైస్కూలు రాబోతున్నదని వాక్రువ్వారు. శ్రీ గునుపూటి అంజనేయులు వందన నమర్పణం గావించారు.

గూడూరు కాలేజి దాత



గూడూరు కాలేజికి 1 లక్ష 25 వేల రూపాయలిచ్చిన దాత
శ్రీ సన్నపరెడ్డి కృష్ణారెడ్డి

స్వర్గీయ వి. మాలకొండారెడ్డి స్మృతి చిహ్నంగా పంచాయతినిర్మించిన రేడియో రూముకు శ్రీ చంద్రశేఖరరెడ్డి 7 తేది సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు.

అనాటి సాయంకాలం శ్రీ చంద్రశేఖరరెడ్డి, ఆనం వెంకటరెడ్డిగారల గౌరవార్థం నమితి అధ్యక్షుడు అల్పాహారవిందు జేసాడు. —మా. వి.

సూళ్ళూరుపేట వార్తలు

అడపిల్లలకు గతనంవత్సరమే ప్రత్యేకంగా మిడిల్‌స్కూలుపెట్టవలసింది. కాని భవనవనతి లభ్యంకానందున నిల్చిపోయింది. ఈ నంవత్సరం స్కూలును ప్రారంభించుటకు, జిల్లావిషత్తు నత్కాన్ని రూ. 25,000 ల వ్యయంతో వునర్నిర్మాణం గావిస్తున్నారు. ఇందులో నమితి అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి కృషి, జి. వ. చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి నహకారం అభినందనీయాలు. స్కూలుకు నూళ్ళూరుపేట ప్రజలు రూ. 10,000 లనే చెల్లించ

—కొరవ 7-వ పేజీలో

నెల్లూరుజిల్లా - కోవూరు తా॥ - పొన్నవాడలో వేంచేసియుండు

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి బ్రహ్మోత్సవములు

21-5-65 తేదినుండి 31-5-65 తేదివరకు
ప్రైభవోపేతంగా జరుగును.

28-5-65 శుక్రవారం నందిసేవ
29-5-65 శనివారము రథోత్సవము
30-5-65 ఆదివారము కళ్యాణము

విద్యుద్దీపాలంకరణలు - బాణసంచావేడుకలు - హరికథలు బుర్రకథలు తదితరకార్యక్రమం నేత్రోత్సవంగానుండును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

వేమిరెడ్డి అంకిరెడ్డి, బి.ఏ., బి.ఎల్.
మేనేజింగు ట్రస్టీ.

పి. నాగిరెడ్డి, బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నేలటూరి గోపాలకృష్ణమూర్తి,
బి.ఎ., బి.ఇడి.

శ్రీమతి పి. ఇందిరమ్మ,
భీమతాటి వెంకయ్య,
ట్రస్టీలు.

శివారెడ్డి పద్యాలు

సింహపురి మండల సర్వస్వం

కొల్లబెట్టినట్టు నెల్లూరు పరిషత్తు
చేరుమేము గొప్ప సేవజేసె
మరుగునపడినవాటి మనతెల్గు కోస్తాకు
మెఱుగుపెట్టి కొంత కొరతదీర్చె!

ఎన్నో వేలుపులకు బిన్నగ్రంథముగాను
మొయ్యరానిబరువు చెయ్యనొప్పి
అల్పన్యాల్పగాళ్ల కలిపయ్యే తట్టుకు
ఎత్తిచూడ పిల్లదేమగేర!

పుస్తకముకొరకు పాత్రమ్ము మూల్యమ్ము
మూడువిడులు, యింక చూడపెళ్లి
తీసిదవపెళ్లి లాసుపైన జెయ్యి
కొనకపోతె ప్రజలు కొట్టుజెయ్యి!

బొ॥ జ॥ స॥ జ॥

తరతరాలనుండి తండ్రిబిడ్డల్లాగ
మీరుమేము కలసిమెలసివుంటు
వుంటినాము, ఎన్నో గండాలదప్పాయి
యుండియూకు పెద్దకొండమీరు!

మా వ్రద్ధ నిశాస్త్రి మాఊజారెకారు
కుబ్రమనిషిగారు క్రొత్తతనకు
పాలిటిక్సు దాంతోవద్దాయ దారపాటు
దానిదేందిపోని జాననన్ను!

నత్తిగాడుకాడు వుత్తరియ్యత్నాంలో
పోట్చిమిన్న అయ్య వచ్చిరాని
నందిగింపివద్దు సాగించుయుద్ధాన్ని
మానుకోకు నేను మద్దతిస్త!

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు

ఒత్తమోత్తముణ్ణి వుపనాయకుడుగాగ
యెన్నుకుంటి పోటీమొపకులేదు,
గోపలయ్యగారి గొప్ప గుర్తించింది
పార్లమెంటు, శాస్త్రి పట్టుబట్టె.

పదవికొద్దిదంచు పరితాపపడబోకు,
కొలువుపెద్దదంచు ఫిలిముమార్చి
విజ్ఞిగబోకు విల్లానభనుడు గో
పాలరెడ్డి నడ్డునాలరాక.

ఇనమడుగు వార్షికోత్సవం

పట్టుకొడ్చు నమితిపవిరెంటు శీనయ్య
స్వచ్ఛమైనమాని హెచ్చియమ్ము
వార్షికోత్సవంలో వాక కప్పతీయుద్చి
సాగనంపివాడు; ధాలరేర!

వచ్చిఊన్న స్కూలు ఇచ్చితంగాబోర్డి
పూడపెరకతారు పుండసీరు
ఐదుపేలుగడితె హైస్కూలుపెడతారు
తప్పక ఉండ ఎంతోగొప్పపేరు!

స్వా మి దా సు

అయ్య స్వామిదాను! ఐదారుతేదిల్లో
బిల్లులిస్తి గ్రాంటు ఒళ్లకీవు,
యింతవరకుబాళ్ల యీలాంటి దివాను
పాదికార్ని ఘనుని నరవగుఱని

ఏ. సి.

మంత్రివర్య ఏసి! మావూరుదయచెయ్యి
రాజుమిందవచ్చి కాలుమోపు
ఎఱ్ఱఅంటువ్యాధి యెలపాస్కరాకింది
నీవు అడుగుపెడితె నెష్టశాద్ది!

స్వర్ణ వేమయ్య

ఎఱ్ఱగాంగితోటి యిందుకింకాటొత్తు
మైత్రిసిళు, వెంచ్ని మానుకోని
కల్లమూనుకోని కాంగ్రెస్తోజేరు
తగనిలాను పైమ మిగిలిపోత!

— —

వారం... వారం...

[illegible]

(3 వ పేజీ కొరవ)

మొన్న, మొన్న మావో దిగ్రాన్ని ముద్దుగా వూరేగించినవారు ఈనాటికి చైనాదళ్యలను ఖండించేవారుగా తయారు గావడం చిత్రంగానేవుంది.

ఇది సత్యమా, స్వప్నమా?

, , ,

ఏది యెట్లున్నా, ఈ దేశంలోని లెఫ్టు కమ్యూనిస్టులతోనహా పాక్ దుర్మార్గమను అంతా ఖండిస్తున్నారనే విషయాన్ని అంగ్లేయులు, అమెరికన్లు గమనించి నడుచుకోవడం మంచిది. రెండునాలుకలు గలవారు. అమెరికా ఆయుధాలతో భిత్తశుద్ధిగలవారిని హింసించడం అమెరికా ప్రతిష్టను ఇనుమడించదు. తమకు అభిమానపాత్రమైన పాక్ దుశ్చర్య అంగ్లేయుల కీర్తికి వన్నెదెచ్చునా?

పాకిస్థానుతో మనమిక ఏమి చెప్పవలసినపనిలేదు. అంతర్జాతీయ లాంఛనాల కోసం యెన్ని ప్రకటనలనైనా చేయండి. అత్యవసరకర్తవ్యంమాత్రం ఐన్మకిక మళ్ళీ ఇండియాజోలికి పోరాదని పాక్ దుర్మార్గులు తలచేటట్లు చేయవలెను.

పాక్ పీడ వదలకపోతే మనకు శాంతి లేదు. నాజీజర్మనీ నేర్పినట్లే చారిత్రకంగా పాకిస్థాను పాఠంనేర్చుకుంటుంది. ద్వితీయ సంగ్రామారంభంలో అది రష్యాతో చేతులుగల్పినట్లే, ఇది చైనాతో చేతులు గలుపుతున్నది. అఖరున రష్యావలన (రష్యా-పాశ్చాత్య మిత్రమండలివలన) అది నాశనమైనది; ఇది చైనాతోకలిసి పాదాక్రాంతం కానున్నది.

వియత్నాంలో రాజీ రాగానే, రష్యా-అమెరికాలు ప్రత్యేకంగానూ, సంయుక్తంగానూ చైనా-పాకిస్థాన్‌ల పని పట్టించడానికి పూనుకుంటవి. ఇది తథ్యం.

, , ,

మనదేశంలో, ఈలోగా యింకొకటి తథ్యం కావలసియున్నది. చైనా-పాకిస్తాన్ల కుట్ర మనలను ఇంతలో వదలదు. మనలను ఉభయులూ ఒకేసారి ఒత్తిడిజేసి, ఉక్కిరి బిక్కిరి చేయవలెనని ప్రయత్నిస్తారు. ఆ సమయంలో, ఈ వంకదేశాన్ని సక్రమంగా పాలిస్తూ ఆవంక యిద్దరు శత్రువుల నెదిరించి పోరాడి మనల్ని గట్టెక్కించడానికి ఇప్పటి ప్రభుత్వం చాలదని పలువురి అభిప్రాయం.

కలకత్తాలో బర్మా విషయంలో నందా-పాటిల్ గారలొకవంక అతుల్యండొకవంక గావించేరళన కాంగ్రెస్ వాదులనేకమందికి విసుగు పుట్టిస్తున్నది. ఇంతేగాక, సంఘవ్యతిరేక దళ్యులకని అరెస్టుచేయబడిన కలకత్తా వర్తకుల విషయంలోకూడా కేంద్ర-రాష్ట్ర నాయకులకు పేచీవచ్చింది. డాక్టర్ బి. సి. రాయ్ వుండేవరకూ కలకత్తా మార్వారీముఖ్యుల మద్దత్తూ, బంగాళీలందరి విశ్వాసం ఆయన పొందిగల్గేవాడు. ఆదార్శ ప్రఫుల్లఘోషవంటి అదర్శవాదికాకున్నా, సమర్థవంతంగా కాంగ్రెస్ సంస్థకు ప్రయోజనాన్ని, వోట్లను పుష్కలంగా బి. సి. రాయ్ సంపాదించిపెట్టేవాడు. ఆయన హరీ అనగానే కథ అడ్డం తిరిగింది. ఏ రాష్ట్రం లోనూ ఒకడు చెప్పడం మరొకడు వినడం అనేది లేకుండానే పోయింది. పై నాయకులే వక్రమార్గదర్శనం జేస్తున్నారు.

నందా 'సోషలిస్టుఫోరం', 'సదాచార సమితి' అంటే అతుల్యునికి అరికాలిమంట. అందువల్ల అతుల్యుడే నందారియని ఒక వాదుకవచ్చింది. అతుల్యుని అనుచరులు అతని గంభీరముద్రను పేర్కొంటారు. ఈ గొడవంతా కాంగ్రెస్ సంస్థను అపాధ మస్తకం బంధించి వదుస్తున్నది.

ఇటువంటి పరిస్థితిలో, దేశాన్ని క్లిష్ట సమయంలో కాపాడడానికి ఇప్పటి ప్రధాన మంత్రిని పైకితేవదీసిన వారివలనమాత్రమే తగిన శక్తియుక్తులు ప్రభుత్వానికి లభ్యం కాగలవా? అని సంశయం కలిగింది. ఈ విమర్శకులలో కొందరు జాతీయ ప్రభుత్వం కావాలంటారు.

జాతీయమంటే, దేశంలో ఏపార్టీలో వున్నా ప్రజ్ఞ-శక్తి గల్గినవారిని ఏరుకుని ఇప్పటివారిలో కొన్ని మార్పులు-చేర్పులు-తీసివేతలుచేసి ఒక బలమైన ప్రభుత్వాన్ని తేవలెనని ఒక అభిప్రాయం. అశోక మెహతను ప్లానింగులోకి తీసుకున్నప్పుడు జరిగిన రచ్చ మళ్ళీ జరగని పక్షంలో ఆ అభిప్రాయం అమూల్యమైది:

లోహియా - నాథ్‌పాయ్ - మసానీ - వాజపాయ్‌వంటి వార్లను దేశానికి సంపూర్ణంగా వినియోగమయ్యేట్లు చేయడానికి ఇదే మార్గం. ఐతే అత్యవసర సమయంలో విభేదాల విషయంలో నోళ్ళుమూసుకొనివుండే నిగ్రహం వీరికందరికీ అవసరం.

, , ,

జాతీయప్రభుత్వమంటే అనేకపార్టీల ప్రభుత్వమని కొందరిభావం. ఇటువంటి నానా గోత్రీకుల్యంవుండే ప్రభుత్వం పగవారికైనా వద్దు.

ఇప్పటి పార్టీలలో ప్రజాబాహుళ్యానికి విశ్వాసంలేదు. పాలించే పార్టీని తొలగించే దిక్కు లేదుగనక దానిని ఆదరిస్తున్నారు. దానిస్థానే మరేపార్టీ వచ్చినా మరింత అధ్వాన్నం-చతుర్మధ్యం అవుతుందేమో ననే భయం వున్నది. ఎన్నిదోషాలున్నా, కాంగ్రెసేనయం అనే భావం వ్యాపించి వున్నది. నిజానికి, అనేక సమయాలలో దేశంకోసం ఒక దృక్పథాన్ని వెల్లడించవలసిన సమయంలో, ప్రతిపక్షాలనేకం సంకుచిత దృక్పథాన్ని వెల్లడించినవి.


సమగ్ర జాతీయదృష్టికలిగి, చక్కగా ప్లానింగును జరిపించే కాంగ్రెసేతరపక్షం ఒక్కటీలేదు.

కాగా, తమ పక్షాలతరఫున ప్రభుత్వంలోకి ప్రతినిధులను పంపవలసిందని కోరితే, పర్యవసానం ఏమవుతుందంటే కౌరవులతో తల గోక్కున్నట్లవుతుంది. నీటి నాయకత్వం సమర్థులకు, బుద్ధిమంతులకు చెందివున్నదని గట్టిగా యెవ్వరూ చెప్పలేకున్నారు. రాజకీయాలు కలుషితమైనవి. ఈ కాలుష్యం అన్నిపక్షాలను చెరిచింది.

అందువలన, జాతీయ ప్రభుత్వమంటే కృపలానీ, రాజాజీవంటివారిపయన్నులో బాధ్యతలు వహించలేకున్నా, ఆశీర్వదించేటట్లుండవలెను. ఇది అసాధ్యంకాదు. ఆపద గొప్పదైనపుడు, ఆపద్ధర్మం స్ఫురిస్తుంది.

ఏమైనప్పటికీ జాతీయప్రభుత్వం అనేది పార్టీల కలగూరగంపగా వుండకూడదు. జాతికి గర్వకారణమైనవారు చేరివుండే ప్రభుత్వం కావలెను.

— —



(4 వ పేజీ కొరవ)

వలసివుంది. శ్రీ అయితా సుందరరాజాశెట్టి శ్రీ చంద్రశేఖరరెడ్డి ముందే 1000 వాగ్దా నంజేసారు. ఈ నిధిసేకరణ కృషిక్తై శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు 20 తేది వస్తున్నారు. ఈ కృషితో అందరూ సహకారంగా, హృదయపూర్వకంగా సహకరించవలెను.

, , ,

7 తేది వుదయం అక్కంపేటవద్ద ట్రంకురోడ్డుమీద ఎ. పి. జె. 1266 లారీ క్రింద ఎనిమిదేండ్లబాలికపడిఅప్పటికప్పుడే మరణించింది. సూళ్ళూరుపేట పోలీసు లారీ డ్రైవరు అప్పారావును అరెస్టుజేసి, లారీని స్వాధీనం చేసుకున్నది.

, , ,

9 తేది సూళ్ళూరుపేట కేంద్ర వుపాధ్యాయసంఘ వార్షికోత్సవం శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. 120 మంది టీచర్లు పాల్గొన్నారు. బి డి. ఓ. శ్రీ లక్ష్మణరావు, సమితి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి, వుపాధ్యక్షుడు శ్రీ ఎం. పాండురంగారెడ్డి, హయ్యర్ సెకండరీస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యంగారలు వుపన్యసించారు. సంఘ కార్యదర్శి శ్రీ వి. గోపాలకృష్ణయ్య వందన సమర్పణం గావించారు.

—మా. వి.

మరొక సిమెంటు మోసం!

ఏప్రెల్‌లో పిడూరు సిమెంటుని 7 టన్నుల బలవపుపొడిఅమ్మి మోసగించిన విషయం లోగడ జమీన్‌రైతులో చదివే వుంటారు. ఇతర గ్రామస్తులు కూడా అవిధంగా మోసపోకుండుటకు శ్రీ ఎం.వి. కృష్ణారెడ్డిగారు అదగాను పత్రికాముఖంగా వెల్లడించారు.

కాని అదే విధమైన మోసం పేడూరులో జరిగింది. దాన్నిగూర్చి శ్రీ తెకుమూరు నారసింహారెడ్డి ఇలావ్రాస్తున్నాడు-"అయ్యా! జమీన్‌రైతులో సిమెంటు మోసాన్నిగూర్చి ప్రకటించారు. మేము చూడలేదు. మేమూ ఆ మోసానికి గురి యయ్యాము. మావూరికి ఏప్రెల్ 26 తేది ఎ. పి. డి. 416 లారీలో 120 బస్తాల సిమెంటుతెచ్చి అమ్మిపోయారు. పర్మిట్ మీదతప్ప సిమెంటు వచ్చే అవకాశంలేదు కాబట్టి; టవున్‌లో కొనితెచ్చుకోవడం కష్టంకాబట్టి; ఏ కంట్రాక్టు మహాశయుడో తెచ్చి చీకట్లో అమ్ముతున్నాడని భ్రమించి తలాకొంచెం కొనుక్కున్నాము. తీరా చూడబోతే అది కల్తీ లేని బలపపుపొడి. అమాయకపు గ్రామస్తులు ఈవిధంగా దగాకు గురికాకుండా జిల్లాకలెక్టరుగారు గట్టిచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను"

సిమెంటు బ్లాకుమార్కెట్‌లో కోరినంత దొరుకుతున్నది, పర్మిట్‌కోసం ఆఫీసులచుట్టూ, వుద్యోగులచుట్టూ తిరిగే శ్రమ, దక్షిణ తాంబూలాలు లెక్కవేస్తే చీకటిధరకు కొనుక్కోవడమే నలీసని అనుభవపూర్వకంగా చెప్తున్నారు. ఇల్లు కట్టుకోవాలని పర్మిట్‌కు దరఖాస్తుపెడితే, ఇల్లు పూర్తి అయిపోయినతర్వాత పర్మిట్ వస్తున్నది. ప్రభుత్వం యింత గట్టిగా వున్నదాని వల్ల బ్లాకుమార్కెట్ ఏమైనా అరికట్టబడిందా అంటే అదేమీలేదు. ఇక యీ పర్మిట్ పద్ధతి యెందుకు? ఈ నిర్బంధాలెందుకు? ప్రభుత్వ ప్రమేయమైనాలేకుంటే ప్రజలు మోసానికి గురికాకుండానా వుందురు.

నెల్లటూరు నిర్యాణం

స్కూలు నెలకొల్పినది మొదలు ఉపాధ్యాయుడుగా, హెడ్మాస్టరుగా 22 ఏండ్లపాటు పనిజేసి, స్కూలును అభివృద్ధిజేసి, గ్రామస్తుల ప్రేమాభిమానాలను చూరగొన్న గూడూరువాసి శ్రీ మోటా నాగరత్నం (46 సం.) గత 30 తేది హృద్రోగంతో హఠాత్తుగా మరణించాడు. శ్రీ నాగరత్నం స్కూలు విషయాలలోనే కాక, గ్రామాభివృద్ధి కార్యక్రమాలలోకూడా ఎంతో శ్రద్ధాసక్తులతో పనిజేసి, చేశెట్టి సోదరుల విశ్వాసాన్ని పొందినవ్యక్తి. వారి అంత్యక్రియలలో గూడూరు ముఖ్యులు చెక్కుమంది పాల్గొన్నారు.

—మా సూ. వి.

— —

కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు

జీపు వేలం

★

నెల్లూరు నార్తుసర్కిల్ సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారువారి ఆఫీసుజీపు ఈ క్రింద కనుపరచిన ప్రదేశములో యాలము వేయబడును.

(1) జీపు నెం A P. N. 2281 రు (MDE 1529) చాసిస్ నెం. GPW 58023. ఇంజను నెం. MB 181984-1942 సంవత్సరం పోర్డుమాడలు.

(2) వేలమువేయు స్థలము, కాలము: నెల్లూరు నార్తు సర్కిల్ సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారువారి కార్యాలయములో 31-5-1965 తేది ఉదియము 10-30 గంటలకు వేలము వేయబడును.

కొనదలచిన వ్యక్తులు పై జీపును నెల్లూరు నార్తు సర్కిలు సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారువారి ఆఫీసు పనిచేయు కాలములో తనిఖీ చేసికొనవచ్చును.

యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసునుండి పొందవచ్చును.

పి. సుబ్రహ్మణ్యంరెడ్డి,
డిప్యూటీ రిజిస్ట్రారు - నెల్లూరు నార్తు

తిరుపతి డి॥ ము॥ కోర్టులో


Sc. 148 of 60. E.P. 321 of 64.
డి. లక్ష్మయ్యనాయుడు — డిక్రీహోల్డరు.
టి. పెద్దవాడు అనే చెంగడు, టి. చిన్నవాడు అనే వెంకటస్వామి — జె. డెట్టర్లు.

వేలం ప్రకటన:- పై నెంబరులో ప్రతివాదుల తాలూకు భూములను వేలమునకు గాను 23-6-65 తేదికి వాయిదావేయబడియున్నది వేలంలో పాటీచేయువారు ముందుగా కోర్టుకువచ్చి సొత్తులయొక్క తగాదాలు, మరింపు వివరములు తెలుసుకొని పై తేదీన హాజరుకొనవలయును.

చిత్తూరు డి. చంద్రగిరి సబు డి. కలిమోట్టువల్లె గ్రామమెక దాఖలా:-
సర్కారు పుంజ సర్వే
నెం. 496/1 రు, య 1-05 ట్లు.
నెం. 496/2 రు, య 1-00 ట్లు.
నెం. 496/3 రు, య 0-99 ట్లు.
నెం. 496/1-A రు, య 1-05 సెంట్లలో యుండు బావిన్ని, బావికి అమర్చియుండు యెలక్ట్రిక్ మోటారుసహా.

—కె. వెంకటస్వామి—అడ్వకేటు.

శూలహరిణి



పరిణామ శూలల కు (లేక) కడుపు నొప్పులకు.
వ్యాధిలక్షణము:- గర్భకోశములోను; వెన్నెముకయందును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులితేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్నను, ఎంత సోడాపుప్పు సేవించివున్నను బాగుఅగును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/-. రు. 5/- అడ్వాన్సు పంపాలె.

పి. సుబ్రహ్మణ్యం.
అనుభవ వైద్యశాల,
ఫోన్ : 71. నెల్లూరు-2.

మీరు ప్రతి నిత్యమూ
నమ్మకంగా వాడతగినది

నేషనల్
కాఫీపొడి
వక్కపొడి

అన్నిషాపులలోను
లభించును.

* * *

నేషనల్
కాఫీ వర్క్సు,
స్టోన్‌హౌస్‌పేట—నెల్లూరు

నూజవీడు డి॥ ము॥ కోర్టులో

P. O. S. No. 297 of 1951.

E. P. No. 39 of 1963.

(1) దొడ్డా రి సుబ్బారావు (2) వంక దామ నాగభూషణం —వాదులు.

వల్లగుడ్ల వెంకటసుబ్బారావు —ప్రతివాది.

యీ డిక్రీ బాకీక్రింద యీ దిగువ సుద హరించిన ఆస్తిని పైన చెప్పబడిన ప్రిన్సి పల్ డి॥ ముం॥కోర్టువారివలన 1-6-1965 తేదిన పగలు 10 గంటల లగాయతు వేలము వేయబడును.

— షెడ్యూలు —

కృష్ణా డి॥ నూజవీడు సబు రిజిష్టరి యిలాకా, కొత్తగూడెం గ్రామంలోని 1-వ ప్రతివాది వల్లగుడ్ల వెంకటసుబ్బారావు తాలూకు యీ డిక్రీ బాకీక్రింద జప్తుఅయి వేలము కావలసిన స్థిరాస్తి వివరం:-

(1) సర్వే నెం. 160/2 కు, య 3-81 ట్లు
నెం. 160/1 కు, య 0-08 ట్లు
నెం. 139/బికు, య 1-57 ట్లు
—కుల్లు:- య 5-46 ట్లు

పాపాయచెర్వు పారుబడి పల్లంభూమికి హద్దులు:- [తూ] శేషాద్రిచెర్వు [ద] రహదారి [ప] పాపాయిచెర్వు [ఉ] వల్లగుడ్ల శశిరేఖ భూమి. యీ హద్దులమధ్య భూమి రూ. 2000/- లు.

సర్కారుపాట రూ. 11,000/- లు.

(2) సర్వే నెం. 78/3 కు, య 3-16 ట్లు జమాలభూమికి హద్దులు.- [తూ] రహదారి [ద] డిటో [ప] వల్లగుడ్ల వెంకటేశ్వరరావుభూమి [ఉ] వల్లగుడ్ల నారాయణ భూమి. ఈ హద్దులమధ్యభూమి య 3-16 సెంట్లు రూ. 1000/- లు.

సర్కారు పాట రూ. 8000/- లు.

1-1-52 లగాయతు 30-6-64 వరకు ఇ. సి. దాఖలు చేయబడినది.

1-వలయిటమున్సు, మరియొక అయిటమున్ను 6-2-54 తేదిన రూ. 5500/- లకు 1-వ ప్రతివాదిపేర నిడదవోలు వెంకట రంగనాథ సత్యనారాయణరావుల క్రయం - యీ క్రయంవల్లనే 1-వ ప్రతివాదికి హక్కు సిద్ధించినది.

— సూరి కృష్ణమూర్తి - వాదివకీలు.

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
•
డాక్టరు సి. రంగయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు

★ బంధుప్రీతి ★

కథ

*

శ్రీ గిద్దలూరు గోపాలరావు

రామారావు చాలా మంచివాడు. యిది నేననేమాటకాదు. అతనితో పరిచయమున్న ప్రతిఒక్కరూ అనేమాట యిది. మనిషికి మంచి తనానికి మధ్యమంతెనలాంటి వాడని కొంతమంది అంటారు.

రామారావుకు యింకా వివాహంకాలేదు. అతన్ని వివాహం చేసుకోవాలని, అమంది హృదయంలో స్థానం సంపాదించుకొని శాశ్వతంగా అతనితో పెనవేసుకొని జీవితం సుఖంగా సాగించాలని చాలామంది అమ్మాయిలు ప్రయత్నించారు. కొంతమంది ధైర్యంచేసి ఏకాంతంలో తమ హృదయాన్ని అతనికి విప్పిచెప్పారు. సమాధానంగా ఒక చిరునవ్వుతప్ప ఫలితం శూన్యమైంది.

రామారావుకు వివాహం చెయ్యాలని అతని బంధువులు, స్నేహితులు చాలా ప్రయత్నించారు అయినా అతనికి యింకా వివాహం కాలేదు. 'యింకా మీకు పెండ్లెందుకుకాలేదు-' అన్నప్రశ్నకు ఒక చిరునవ్వు నవ్వి వూరుకుంటాడు. అతని పెదాలమీద కనుపించే చిరునవ్వు ఎలాంటి అర్థమూలేని స్వచ్ఛమైన వెలయేటి సిరిలాంటిది.

'మీరు పెండ్లిచేసుకోవటంమానేశారా?'- అన్న ప్రశ్నకుగూడా అతనిచ్చే సమాధానం - ఆ చిరునవ్వే. ఎవ్వరూగూడా వివాహాన్నిగూర్చి అతన్నుంచి యెలాంటి సమాధానం రాలేదు. అసలు రాదని అంతా నిర్ణయించుకున్నారు.

అసలు అతనికి పెండ్లెందుకుకాలేదు అన్న విషయం నాకుతెలును. కాని నేను చెప్పదలచుకోలేదు. ఎందు చేతంటే, తీగలాగితే డొంకంతా కదిలినట్లు ఒక్క వాక్యంలో చెప్పనారంభిస్తే వొక వాల్యూం తయారవుతుంది. అందువల్ల మరోసారి యెప్పుడైనా చెప్తాను.

రామారావు పెద్దచదువే చదివాడు. కాని చిన్నవుద్యోగం చేస్తున్నాడు. ప్రయత్నిస్తే పెద్దవుద్యోగం అతని పాదాలదగ్గర వాలుతుంది. కాని ఆవుద్దేశం అతనికిలేదు. తానొక్కడు బ్రతికేందుకు ఆచిన్న వుద్యోగం చాలుననుకున్నాడు...జీవితం చాలా ప్రశాంతంగా గడుపుకొని పోతున్నాడు. దేనికోసమూ తాపత్రయ పడటంలేదు. పరిమితమైన జీవితంలో ఎంతో సంతృప్తి చిక్కిందతనికి. అతని జీవితంచూచి ధనవంతులు, కీర్తిమంతులు, పెద్దవుద్యోగులు గూడా అసూయ జెందారు.

రామారావుకు దగ్గర బంధువులెవ్వరూ లేరు. అబస్తీలోనే ఎక్కడో దూరపు బంధువులున్నారని వినటమేగాని ఎవ్వరూ చూడలేదు. ఎవరి యిళ్ళకూవెళ్ళే తత్వం కాదతనిది.

ఆరోజు ఆదివారం. ఉదయం గదిలో కూర్చొని, రవీంద్రుని 'శేషకవిత' చదువు కుంటున్నాడు రామారావు. తూర్పు గాలి, లైట నూర్యుని తీక్ష్ణకిరణాలకు భయపడి కిటికీగుండా గదిలోకి పరుగెత్తుతూవుంది. ఒకావిడ గదిలో కొచ్చింది, పదేళ్ళ కుర్రవాణ్ణి వెంటబెట్టుకొని. పుస్తకంలో తల దూర్చివున్న రామారావు వారి రాక గమనించలేదు.

'రామారావుగారిల్లు యిదేనాండి'-అంది ఆవిడ.

'అవును. మీరెవరు'- అన్నాడు.

'నాపేరు పార్వతమ్మ. యీవూర్లోనె వుంటున్నాము...'అంటూ రామారావుతో బుట్టరికం కలపేసింది. ఒక దూరపు బంధువును చూడటంతో రామారావుకు ఎంతో ఆనందం కలిగింది.

'యీరోజు మాయింటికి రా అన్నయ్యా'- అన్నది. ఆప్యాయత అమృతతుల్యంగా తోచింది. ఆరోజు సాయంకాలం పార్వతమ్మ యింటికి వెళ్ళాడు. మధ్యరకం కుటుంబం పార్వతమ్మది. పిల్లా జల్లా ఎక్కువగానె వున్నారు. అప్పుడప్పుడూ వారి యింటికి పోతూ వస్తూ వున్నాడు. ఆ కుటుంబస్థితి చూచిందర్వాత వారికి సహాయంగా వుండాలనుకున్నాడు. పార్వతమ్మ అయాచితంగా వచ్చిన సహాయాన్ని ఆత్రుతగా అందుకొంది. తరచూ కుటుంబ సమేతంగా రామారావుయింట్లో రోజుల తరబడి మకాం ప్రారంభించింది పార్వతమ్మ.

కాలం జరుగుతూవుంది.

ఒకరోజు నలభైసంవత్సరాల వ్యక్తి ఆఫీసుదగ్గరకొచ్చి, మాటామాటా సంచయంలో, రామారావుతో బంధుత్వం కలేశాడు. మరోబంధువు పరిచయమైనందుకు పరమానందమైంది రామారావుకు. మరురోజు ఆ వ్యక్తి భార్య (కాంతమ్మ) సమేతంగా రామారావుయింట్లో హాజరైనాడు. అప్పటినుంచి ఆ మిటునగేటి లైను మీద రామారావుయింటికి, కాంతమ్మ యింటికి తరచు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రశాంతంగావున్న రామారావు యిల్లు, యిప్పుడు పార్వతమ్మ, కాంతమ్మ రాకపోకలతో డబుల్‌లైనుమీద పోకేపూరి రైళ్లవరుగెత్తినంతసందడిగా వుండేది. ఆయిల్లు వారిద్దరికీ ఒక జంక్షనైంది.

ఒక్కడు. వచ్చేజీతమంతా పంచేస్తాడు అని రామారావునుంచి పూర్తిసహాయం పొందాలని పోకరికొకరు పోటీపడేవాళ్లు- పార్వతమ్మ, కాంతమ్మలు. పోనీలే అని వారికి పూర్తిసహాయం చేస్తూవుండేవాడు. కాని జీతం చాలకుండావచ్చింది. తన ఖర్చులు చాలతగ్గించుకున్నాడు. తనకు వొక ఎకరాభూమివుంది. అందులోవచ్చే మక్తాధాన్యంగూడా చెరిసగం యిచ్చేవాడు.

యింతవరకు ఏమచ్చాలేని రామారావు, యీ బంధుప్రీతితో అవసరాలు అనుకోకుండా పెరిగిపోయి లంచంపట్టడంప్రారంభించాడు. ఆత్మవంచన అపరాధమైనా, ఆడబ్బుతో యితరుల అవసరాలను తీరుస్తున్నాడు కాబట్టి తప్పులేదని మనస్సుతృప్తి పడుతున్నాడు కాని అతని నైతికపతనాన్ని చాలామంది వేలెత్తిచూపారు.

డబ్బు సహాయం పొందేదికాకుండా, ఇంట్లోవున్న వస్తువులుకూడా సంగ్రహించడం ప్రారంభించారు పార్వతమ్మ, కాంతమ్మలు. పిల్లవాడికి పరీక్షలు- పేకు పనలేది చదువుకోవాలి, అలారంగడియారంయిస్తే మరలా తెచ్చిస్తానిచెప్పి గడియారం తీసుకపోయింది పార్వతమ్మ. ఆ విషయంతెలిసి, అమ్మాయిని చూచేందుకు పెండ్లివారొస్తున్నారు, పేము కుర్చీలు యివ్వు అన్నయ్యా మరలా తెచ్చిస్తానని, కుర్చీలు తీసుకపోయింది కాంతమ్మ.అంతే యిద్దరిలో యెవ్వరూ ఆవస్తువులు తెచ్చివ్వలేదు. ఇలాగే చాలావస్తువులు తీసుకపోయ్యారు. అతనిపొలం వ్రాయించుకోవాలని వొకరు, ఇల్లు వ్రాయించుకోవాలని మరొకరు పోటీపడ్డారు. అతని అభిమానం సంపాదించేందుకు వొకరిమీదవొకరు చాడీలుచెప్పేవారు. ప్రబలవిరోధులుగూడా అలా ప్రవర్తించరు, దొంగలుగూడా అలా దోచుకోను ప్రయత్నించరు.

ప్రశాంత జీవితం గడుపుతూవున్న రామారావు యీనాడు అశాంతితో బాధపడుతున్నాడు. యిలా అవుతుందని అతను అనుకోలేదు.

పార్వతమ్మకే అంతా దోచిపెట్టున్నాడని కాంతమ్మ అక్కసు వెళ్ళబోసేది. మాక్షేమంబెట్టాడు అంతా కాంతమ్మ కుటుంబానికే సహాయం చేస్తున్నాడని పార్వతమ్మ ఆరోపణ చేసేది. ఇది పెరిగి పెరిగి ఎంతవరకొచ్చిందంటె, రామారావు వట్టి నీచుడని, పక్షపాతని, ఒక కంటిలోవెన్న ఒక కంటిలోసున్నం పెట్టుకున్న కపటి అని నిందించేవరకొచ్చింది.

...రామారావు మనస్సు నొచ్చుకుంది.

అయాచితంగా పార్వతమ్మ, కాంతమ్మ కుటుంబాలకు ఎంతో సహాయం చేశాడు. వారికోసం లంచంపట్టాడు. తనఖర్చులెన్నో తగ్గించుకున్నాడు. యింత చేసినగూడా వారి దృష్టిలో తాను చెడ్డవాడు. యిలా ఎందుకనిపించుకోవాలి. బంధుప్రీతితో వారికి సహాయం చేశాడు. చివరకు తనకు అశాంతి మిగిలింది. రోజు తనవాకిటికొచ్చే బిచ్చగాడికి ఒక్కపైసాయిస్తే, 'కలకాలంబ్రతుకు ధర్మప్రభో'- అని దీవించిపోతాడు. యీ బంధువులనబడే రాబందుల్లో ఆదిలేదు.

ఆరోజంతా అతని మనస్సు కల్లోల కడలిలావుండిపోయింది. ఆరుబైట వెన్నెల్లో వాలుకుర్చీలో పండుకున్నాడు. ఆకాశంలో చంద్రుడు చాలాదూరంగా కనుపిస్తున్నాడు. నల్లనిమేఘాలు చంద్రుని ప్రకాశానికి అడ్డువచ్చి తొలగిపోతున్నాయి. మేఘాల నీడలు నేలమీద పడుతున్నాయి, కదలిపోతున్నాయి. ఆ విచూస్తూవున్న రామారావు ఆ కుర్చీలో అలాగే నిద్రపోయ్యాడు.

పార్వతమ్మ రామారావుమీద అలిగింది. వారంరోజులనుండి అతనియింటికి రాలేదు. కాంతమ్మగూడా అంతే. అతని యింటికి రాలేదనేగాని, వారిద్దరి మనస్సు ఆరాటపడుతూవుండేది. యీ వారంరోజులు కాంతమ్మ ఎంత తినేసిందోనని పార్వతమ్మ, పార్వతమ్మ ఎంత సంగ్రహించిందోనని కాంతమ్మ బాధపడిపొయ్యారు. ఒక రోజు ఉదయం అనుకోకుండా పార్వతమ్మ వచ్చింది. కొంత సేపటికి కాంతమ్మగూడా వచ్చింది. కాంతమ్మనుచూచిన పార్వతమ్మ మూతి ముప్పైవంకలు పోయింది.

'యీమధ్య వారంరోజులనుండి వంట్లో బాగులేక రాలేకపొయ్యాను అన్నయ్యా'- అంది పార్వతమ్మ.

ఇంతలో వాకిటిముందు బండిఆగింది. బండివాడిని పిలిచి 'యీ సామానంతా ఆ బండిలో పెట్టు' అన్నాడు రామారావు. కాంతమ్మ,పార్వతమ్మలు సంగ్రహించగా, పోను ఒక మంచము, పరుపు మిగిలాయి ఆ యింట్లో.

'సామాను యెక్కడికి అన్నయ్యా'అంది కాంతమ్మ. 'ఈ యిల్లు, నాభూమి, అనాధశిశుశరణాలయానికి వ్రాసేశాను. యీరోజు యిల్లు స్వాధీనం చేసుకుంటారు' అన్నాడు.

కాంతమ్మ నిలువునా నీరైంది. పార్వతమ్మ నెత్తిన బండపడ్డట్లయింది. ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు. ఇద్దరికీ కూర్చున్నచోటునుంచి లేచేందుకుగూడా శక్తిలేకపోయింది.

— —

లోకసంచారి

(3 వ పేజీ తరువాయి)

మారిషియస్ దీవికి యిటీవల బ్రిటిష్ కాలనీల మంత్రి గ్రీన్‌వుడ్ వెళ్ళినాడు. అటువంటి సమయాలలో స్వరాజ్యంకోసం ప్రదర్శనాలుచేయడం కాలనీలకు పరిపాటి.

కాని ఈ దీవిలో జరిగిన ప్రదర్శన మేమిటంటే- స్వాతంత్ర్యమంటే వస్తుమాడి చావడం, కాంగో-ఘన సీమలగతి మాకు పట్టించవద్దు అనే వాక్యాలువ్రాసిన అట్టలతో ఊరేగింపు జరిగింది. (చిత్రం. చూ. సచిత్రవారపత్రిక Illustratep Weekly, 2 May 1965).

గ్రీన్‌వుడ్ మహాశయా! కొంపదీసి మాకు స్వరాజ్యంగనక యిచ్చేవు? నీకు పుణ్యముంటుంది - బ్రిటిష్ రాజ్యంలో ఈ దీవిని కల్పుకొని, దీనిని అభివృద్ధికి తీసుకరండి!-ఇదీ ఆ ప్రదర్శకుల కోర్కె.

అల్జీరియాను ఈవిధంగానే కలుపుకొని వృద్ధికి తేవాలని ఫ్రెంచివారనుకున్నారు. కాని, అది సాధ్యంకాలేదు.

— —

పంచాంగం

గురు మౌఢ్యము

మే నెల 19 తేది మొదలు జూన్‌నెల 12 తేదివరకు పడమరదిశ గురుమౌఢ్యం.

ముహూర్తము

మే నెల 16 తేది ముహూర్తదినము.

షష్టగ్రహకూటం

మే నెల 29, 30, 31 తేదులు వృషభ రాశియందు రవి, చంద్ర, బుధ, గురు శుక్ర, రాహువుల కూటమి. ఇట్టు వర్తమాన, భావికాలములు దేశాదులు పరస్పర భీతికర అవరోధములు అన్పదములుగా వుండును.

మే నెల తిధులు

15 శని	పూర్ణిమ	సా.	4-40 గం.వ
16 ఆది	బహుళ		
	పాడ్యమి	సా.	5-15 గం.వ
17 సోమ	విదియ	సా.	6-12 గం.వ
18 మంగళ	తదియ	రా.	7-27 గం.వ
19 బుధ	చవితి	రా.	9-47 గం.వ
20 గురు	పంచమి	రా.	11-48 గం.వ
21 శుక్ర	షష్టి	రా.	1-32 గం.వ

మే నెల 24 తేది రాత్రి 2-41 గంటల వరకు కృత్తికకార్తెయుండును.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

బందరు డి॥ ము॥ కోర్టులో

S. C. 147 of 64. E. P. 287 of 64.

తమ్మన శ్రీరంగనాయకమ్మ - సాకిన - బందరు ... —డిక్రీహోల్డరు.

బొర్రా లక్ష్మయ్య - సుల్తానగరం - గొల్లపాలెం —జెడ్జిమెంటు డెట్టరు.

కృష్ణాడిస్ట్రిక్టు బందరు సబు రిజిస్ట్రారు వారి యిలాకా, బందరు తాలూకా, సుల్తానగరం గొల్లపాలెం గ్రామములో వున్నటువంటిన్ని ఈ డిక్రీబాకీ క్రిందను జప్తుఅయి నటువంటిన్నీ 7-6-65 తేదిన యేలము కానున్నటువంటిన్నీ ప్రతివాది స్వాధీన హక్కుభుక్తములలో యున్న ఆస్తివైనం:-


(1) రీసర్వే డి. నెం. 38/1 కు య 3-01 సెంట్లుకు హద్దులు:- [తూ] బోదె [ద] బొర్రా వీరభద్రరావు - యీ. నరసింహారావు - యీ. రంగారావు వగైరాలు [ప] చలకుల శెట్టి రామశాస్త్రుర్లుగారు, మట్టా పోతరాజుల భూమి. [ఉ] రీ సర్వే డి. నెం. 38/2 కు భూమి వుంత. యీ హద్దుల మధ్య 3-01 ట్లు శేరీపల్లంభూమి.

Upset price Rs. 9000/- Subject to mortgage.

1-1-52 to 18-9-64 తేది వరకు ఇ. సి. తీసుకోవడమైనది.

31-10-60 తేదిన రూ. 4650/- కు J. D. R. బొర్రా లక్ష్మయ్య పెదనవడ్ల మన్నాడు కో-ఆపరేటివ్ ల్యాండుమార్టిగేజి బ్యాంకు లిమిటెడ్ వారిపేరను నెల 1-కి 100-కి రూ. 0-8-6 లు చొ॥ 15 సంవత్సరములలో తీరుమానించేలాగున జప్తు ఆస్తిన్నీ యింకా యితర ఆస్తిన్నీ తనఖా వ్రాసినట్లు ఎకాంబ్రన్సు సర్టిఫికెట్టు వల్ల కనబడుచున్నది.

—తమ్మన శ్రీరంగనాయకమ్మ, డిక్రీహోల్డరు.



బాబురావు వరంగల్

ప్ర: 'నందివిక్కర్స్' నిర్మాత వై. వి. రావు, 'తోటలోపిల్ల కోటలోరాజు' నిర్మాత వై. వి. రావు, 'డిటెక్టివ్' మానవత్రిక సంపాదకుడు వై. వి. రావు – ఈ ముగ్గురూ ఒకవ్యక్తేనా?

జ: కాదు. 'నందివిక్కర్స్' వై. వి. రావు వేరు, మిగతాయిద్దరూ ఒకరే.

కమల్ శ్రీ నెల్లూరు

ప్ర: 'సక్కుబాయి' చిత్రాన్ని దిస్నిఫ్రదర్స్ నిర్మిస్తూండే, మీరు అంజలీదేవి కిస్తుందన్న వ్రాసారేమిటి?

జ: 'దిస్నిఫ్రదర్స్'కూడా అమెదే.

సి. విజయానందరావు నెల్లూరు

ప్ర: 'అంతస్తులు', 'దేవత' చిత్రాలు ఎంతవరకువచ్చాయి? తమిళచిత్రం 'కాత్తిరిందకన్లళ్' ఆధారంగా తీస్తున్నారా 'దేవత' చిత్రాన్ని?

జ: 'అంతస్తులు' మాదొంతయ్యింది. 'దేవత' నాలుగోవంతు అయింది. 'కాత్తిరిందకన్లళ్' చిత్రాన్ని డబ్ చేసి తెలుగులో వదిలారుగా.

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే వంపాలి.
శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 వేర్‌వ్యూకోడ్, మాంబళం,
మద్రాసు–33.

సురేంద్ర రెడ్డి వరకవిపూడి

ప్ర: అప్పుపూర్ణాపిక్చర్స్ నిర్మాత వి. మధుసూదనరావు అని వుంటుంది. మరి నాగేశ్వరరావు నిర్మాతకాదా?

జ: నాగేశ్వరరావు అనంతరం నిర్మాత.

పి. వెంకురెడ్డి కావలి

ప్ర: చిత్రికానంపాదకుడు చక్రపాణి, చిత్రనిర్మాత చక్రపాణి ఒకరేనా?

జ: ఒక్కరే.

నజీర్ బాషా రాపూరు

ప్ర: ప్రణయనన్నివేశాలు ఎక్కువగానున్న చిత్రం ప్రదర్శన పొందగలదంటారు. మీరేమంటారు?

జ: కాదంటాను.

సిలార్ సాహెబ్ గౌరవరం

ప్ర: పంబసాల–నుశీల పాటలు అనకితో వినే వొందరు, భానుమతిపాటలు వినలేరు. కారణం?

జ: వారికి సంగీతజ్ఞానంలేదు.

బి. శ్రీశైలం హైదరాబాదు

ప్ర: 'పాండవ వనవాసం'లో రామారావు నిజంగా వేమనతో పోల్లాడాడా?

జ: నిజంగా వేమనతో పోల్లాడగలడా!

సి. మాధవరావు నెల్లూరు

ప్ర: 'మంగమ్మశపథం' లాంటి చిత్రాలు రొమాన్స్‌లో ఇంగ్లీషుచిత్రాలనుకూడా మరపిస్తున్నాయి, సెన్సారువారు ఏమి చేస్తున్నట్లు?

జ: వారుకూడా మీసి అనందిస్తూండి వుంటారు.

బి. డి. శర్మ హైదరాబాదు

ప్ర: 'పాండవ వనవాసం'లో చిత్రసేనుడుగా నటించినదెవరు?

జ: చూశిపోశ.

జి. బి. ప్రసాద్ గూడూరు

ప్ర: 'రామదాసు'లో విష్ణువుగా నటించిన నాగేశ్వరరావు రాముడుగా ఎందుకు నటించకూడదు?

జ: రాముడుగా రామారావు పాప్యులర్ అయ్యారు కాబట్టి నాగేశ్వరరావును విష్ణువుగా వేయించారు నాగయ్యగారు.

సుందర్ ముంగమూరు

ప్ర: మాధవిప్రొడక్షన్స్ నిర్మాత వి. ఎన్. ఆర్. అంజనేయులు, రంగస్థలనటుడు వి. ఎన్. ఆర్. అంజనేయులు ఒకరేనా?

జ: కాదు.

ఐ. శకుంతల ఖుచ్చిరెడ్డిపాళెం

ప్ర: 'తేనెమనసులు'లోని రాధాకుమారి మానెనపటి యెలాఅవుతుంది?

జ: ఆమె కొత్తనటి కాదు.

పాఠశాలల వార్షికోత్సవాలు ★

ఇంగ్లీషు ప్రసంగాలు!

కావలి విద్యోదయ బాలుర పుస్తక పాఠశాల వార్షికోత్సవం, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రారు శ్రీ ఎం. రామానుజరావు నాయుడుగారి అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ చెన్నారాయుడు వార్షికనివేదిక సమర్పించారు. నెల్లూరు గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజి లెక్చరరు శ్రీ కె. పెంచలయ్య వుపన్యసించారు. డాక్టరు బి. యశోద బహుమతి ప్రదానం గావించింది.

చిన్నపిల్లల కుద్దేశింపబడిన ఈ వార్షికోత్సవసభలో పర్వలంచరూ ఇంగ్లీషులో వుపన్యాసాలు దంపదం అందరికీ ఆశ్చర్యం కల్గించింది! వీరు తమ వుపన్యాసాలలో హితబోధలేమైనా చేసివుంటే, పిల్లలకు అర్థంకానప్పుడు, అవి తుష్కదండుగేగవా! ఇకనైనా యిలాంటి సమావేశాల్లో తెలుగులో మాట్లాడడం బాగుంటుంది.

విడవలూరు 'ప్రగతి'

విడవలూరు హైస్కూలు వార్షికోత్సవం చాలవైభవంగా జరిగింది. ఉదయం కావలి హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. రామస్వామిరావు విజ్ఞాపనపత్ర ప్రదర్శనాన్ని ప్రారంభించారు. రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ చిత్రపటాన్ని శ్రీ కోడూరు శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో స్కూల్ పత్రిక 'ప్రగతి' వెలువడింది. సభకు అధ్యక్షత వహించిన శ్రీ సల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, విద్యార్థుల రచనావ్యాసంగానికి ప్రోత్సాహమిచ్చే పత్రికను వెలువరించి నందుకు అభినందించారు. స్కూలును నిరంతర సేవతో అభివృద్ధి పరుస్తున్న హెడ్మాస్టరు శ్రీ వి. రాధాకృష్ణమూర్తిని ప్రశంసించారు.

సాయంకాలం శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి అధ్యక్షించిన సభలో, వి. డి. ఓ. శ్రీ రామచంద్రరావు వుపన్యసించారు. శ్రీమతి లిల్లీస్వామిదాస్ బహుమతులు పంచారు. వెంకట్రామ అండ్ కంపెనివారు మూడు బహుమతులిచ్చారు.

స్కూలు కమిటీవారి ఆవరణ, ఉపాధ్యాయుల–పాత విద్యార్థుల సహకారం, విద్యార్థుల క్రమశిక్షణ, స్కూలు అలంకరణ–వార్షికోత్సవానికి వెలుగును చేకూర్చాయి. —ఎ. గోవిందప్రసాదరెడ్డి

కాంపాండుగోడ వాగ్దానం

వరిగుంటపాడు హైస్కూలు వార్షికోత్సవం, జిల్లాపరిషత్తు వుపాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడుగారి అధ్యక్షత్యంలో జరిగింది. ప్రధానోపాధ్యాయుడు కోరిన స్కూలు కాంపాండుగోడకు కొండవనాయుడుగారు వాగ్దానం చేసారు. స్కూలుకు గదులుకట్టిస్తున్న దాతలను అభినందించారు. స్కూల్ ఫైనల్ విద్యార్థులకు రాత్రి పాఠాలుకూడా నిర్వహించిన హెడ్మాస్టరు శ్రీ వి. ఎల్. నారాయణరావుగారి శ్రద్ధానక్తులను శ్లాఘించారు.

స్కూలు సారస్వతపత్రికకు కనిగిరి జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ వెంకటసుబ్బయ్య; స్కూలు పద్దకు రప్పించబడిన తపాలు పెట్టెకు వి. డి. ఓ. శ్రీ వై. వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవాలు జరిపారు. సర్వవాద హైస్కూలు తెలుగు పండితుడు శ్రీ సుబ్రహ్మణ్యంగారుకూడా వుపన్యసించారు. వింజమూరు సమితి వుపాధ్యక్షుడు శ్రీ సుంకర వెంకటసుబ్బయ్య బహుమతులు పంచగా; తమ కార్యకలాపాలకు సంపూర్ణ సహకారాన్నిస్తున్న కరణం శ్రీ ఎం. లక్ష్మీనరసింహారావుకు హెడ్మాస్టరు ప్రత్యేకంగా ధన్యవాదములు చెప్పారు.

శలవులను సంఘసేవకు వినియోగించండి!

కురిచేడు శ్రీ ఎనిశెట్టి రంగనాయకులు జి. ప. హైస్కూలు వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తూ, తర్కుబాడు సమితిఅధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద, శలవులను సంఘసేవకు సద్వినియోగంచేయవలసిందిగా హితవుచెప్పారు. గుంటూరు పి. సి. కళాశాల ఆంధ్ర భాషాధ్యాపకులు శ్రీ బమ్మలమడక మాధవరాయశర్మ శంకరజయంతిని గూర్చిచెప్పి, యువకులిలాగి విజ్ఞానార్జన చేయవలసిందిగా వుద్బోధించారు.

శ్రీ మహానంద స్కూలులో రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.



జగపతివారి 'అంతస్తులు'లో భానుమతి

హైదరాబాదు చిత్ర సమాచార్

బాబూమూవీస్ చిత్రాలకు ఇక అత్రేయ వ్రాయరా?

ఇస్కా వసంతకుమార్ ఎం. పి.

బాబూమూవీస్ చిత్రాలు: "మంచి మనసులు," "మూగమనసులు" "తేనె మనసులు"– మూడూకూడా నిర్మాతలకు మంచి పేరు ప్రతిష్ఠలను తెచ్చాయి. కథా రచనలో వీరి నంస్థకు ఒక ప్రత్యేకత వున్నది. దర్శకులు ఆదుర్తి, రచయితలు ముళ్లపూడి, ఆత్రేయలు కలిసి స్క్రిప్టు తయారు చేయడం పిరివ్రత్యేకత. అందుకే వీరి సినిమా కథలలో లోపాలు చాలా తక్కువగా వుంటాయి. ఇక వీరి చిత్రాలకు మొదటి నుండికూడా అద్భుత ఆత్రేయ సంభాషణలు వ్రాస్తున్నారు. మూడు చిత్రాలలోకూడా వారి సంభాషణలు మణిపూసలలాగుండినవని, ఇంకా చదువుకోవల్సినవని విమర్శకులు అభిప్రాయపడ్డారు. ఆత్రేయ పై చిత్రాలలో వ్రాసిన పాటలుకూడా ప్రజాదరణ పొందినవి. అలా మాటలు, పాటలు వ్రాసిన అద్భుత ఆత్రేయకు, బాబూమూవీస్ దర్శక నిర్మాతలకు యిటీవల కొన్ని అభిప్రాయభేదాలు వచ్చినట్లు, ఆత్రేయ యిక ముందు వారిచిత్రాలకు సంభాషణలు వ్రాయరని తెలుస్తున్నది. "తేనె మనసులు" పై టిల్పులో సంభాషణలు వ్రాసినవారు "అద్భుత ఆత్రేయ–మరియు–కె. విశ్వనాథ్ అని వ్రాయబడివున్నది. శ్రీ కె. విశ్వనాథ్ చిత్రానికినవరచుకులు. స్వల్పమైన మార్పులు చేసినంతనే సంభాషణల రచయితగా శ్రీ విశ్వనాథ్ పేరు వేయించుకోవడం వుచితముగాలేదని ఆత్రేయ అభిప్రాయపడుచున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

——

పొరపాటు చేయవద్దు!
వెనుక చింతించ వద్దు!

మంచి చదువు కావలెనా?
ఇంగ్లీషు సులభంగా నేర్చుకోవలెనా?
డాక్టరు, యింజనీరింగు కోర్సులలో చేరుటకు ఇంగ్లీషు–లెక్కలు, సైన్సులలో మంచి మార్కులు కావలెనా? అద్భుతమైన శిక్షణకు.

15 సంగీలు పేరుపొందిన

శ్రీ వాణీ ట్యూటోరియల్ కాలేజి,

51, (మంటపాలు) అశోకారోడ్డు
నెల్లూరులో చేరండి!

B.A., B.Sc. (Maths); P.U.C. మెట్రిక్., S.S.L.C., 4, 5 ఫారమ్స

&

బాల విద్యానికేతన్

(బాల–బాలికలకు యింగ్లీషు మీడియం స్కూలు)
లాబొరేటరీ – హాస్టలు,
బాలికలకు ప్రత్యేక తరగతులు
గలవు - ప్రతి సంవత్సరము
ఉత్తమ ఫలితములు.

డి. శ్రీనివాసరావు, డైరెక్టర్.
డి. వెంకట్రావు, M.A ప్రిన్సిపాల్

వై. కొండయ్య మెమోరియల్ టోర్నమెంట్సు

కావలి - నెల్లూరుజిల్లా (A.P.)

ఈ క్రింది ఆటల పోటీలు కావలి A. B. M. స్కూలు ఆవరణములో 31-5-65 నుండి నిర్వహింపబడును. ఆంధ్ర ప్రాంతపు టీములు మాత్రమే పాల్గొనవలెను. ఎంట్రీలు మే 22 లోగా కమిటీ కార్యదర్శికి అందవలెను.

ప్రవేశరుసుములు:-

1. చెడుగుడు [సిక్పర్సు]	రూ.	6/-
2. బాట్‌మెంటన్ [డబుల్సు]	రూ.	3/-
3. వాలీబాల్ [డబుల్సు]	రూ.	4/-
4. బాడ్‌మెంటన్ [ప్రైజు]	రూ.	6/-

లాడ్జింగు వసతులు మాత్రమే గలవు.
నవ్వనాక్కులు కమిటీకి చెందియున్నవి.
ఈ చిరునామాకు ఎంట్రీలు పంపవలెను.

పి. చిన్నయ్య,
షెడ్యూల్డు ఫెడరేషన్ సెక్రటరీ
ఎ. ఎ. స్ట్రీట్,
కావలి, నెల్లూరుజిల్లా. (ఆం. ప్ర.)

కోడూరు వెంకనపాళెం
గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

★

నెల్లూరు తా॥ నెల్లూరుజిల్లా, కోడూరు వెంకనపాళెం గ్రామ పంచాయతీ ఆఫీసు (Compound Wall) ప్రహరీగోడ నిర్మాణమునకు పెండర్లు కోరబడుచున్నవి. సదరు పెండర్లు 22-5-1965 శేది సా॥ 4 గం॥ వరకు సీల్డు చేయబడిన పెండర్లు తీసుకొనబడును.

అదే శేది సా॥ 5 గంలకు పంచాయతీ ఆఫీసు భవనమున్ధ నదరు పెండరుదార్ల సమక్షములో సీల్డుకవర్లు తెరవబడును.

పనిఎస్టిమేటు రూ. 3400/- లు.
వెల్లించవలసిన డిపాజిట్టు } రూ. 85/- లు.

ఎస్టిమేటు - యితర వివరములు మా కార్యాలయము నుండి పొందవచ్చును.

యం. వి. కృష్ణారెడ్డి,
సర్పంచ్.

ఉన్నాళూరు—

యథార్థవాది

గోపాలరెడ్డిగారి ఉపనాయకత్వం



మౌలానా ఆజాదు, గోవిందవల్లభపంత్ గారలు అలంకరించినస్థానం అది. వారు

—కొరత 6-వ పేజీలో

ధర్మతేజప్రతిపాదన

(మొదటి పేజీకొరవ)

గుండం ఎవర్ పథకంగూర్చి విలేఖర్లకు వివరించారు.

గత శుక్రవారంనాడు ఈ పథకానికి సంబంధించిన ఒప్పందం పత్రాలపైన యిక్కడ సంతకాలు జరిగాయి.

తేజగారి ప్రతిపాదన యెంతబాగా వుందంటే, నమ్మశక్యంగాకుండావుంది, అని రాష్ట్ర ఎలక్ట్రిసిటీబోర్డు అధ్యక్షుడు జె. వి. నర్సింగరావుగారు, ఒప్పందంపై సంతకాలనంతరం, ప్రసంగిస్తూ చెప్పారు.

ఇంత అనుకూలంగావున్నప్పటికీ ఈ పథకానికి కేంద్రం మంజూరీ యివ్వడానికి రెండేళ్ళు పట్టింది. ఇలాంటి ఒప్పందాన్ని అదివరకు ప్రభుత్వం కేంద్రంలోకాని రాష్ట్రంలోకాని ఒకేవ్యక్తితో జరుపుకోలేదు. ఇది కాంట్రాక్టు పద్ధతికూడాకాదు. కాంట్రాక్టుకింద పని కొనసాగడానికి ప్రభుత్వమే దఫాలవారిగా డబ్బు యిస్తుంది. ఇక్కడ పనంతా ఐపోయి, విద్యుదుత్పాదన ప్రారంభమైన వీడాదికి దఫాలవారిగా డబ్బుయిస్తారు. అదికూడా నూటికి 5శాతం వడ్డీపైన పైగా, అనుకున్నప్రకారం 36 మాసాల్లో కేంద్రం నిర్మాణం పూర్తికాకపోయినట్లయితే పెనాల్టీనికూడా డాక్టర్ తేజ చెల్లించడానికి నమ్మతించారు.

ఇలాంటి ప్రతిపాదన అయన చేసినంటనే ఢిల్లీ బొంబాయిలోని వాణిక్రము ఖులు, తోటి పారిశ్రామికవేత్తలు అయన్ని పిచ్చివాడన్నారు. తెలివితక్కువతన మన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడి దార్లు వివిధంగానైనా ప్రభుత్వంనుంది డబ్బురాబట్టుకొని ప్రభుత్వధనంతో వ్యాపారంచేసే తురోజుల్లో, వారు మరోవిధమైన వైఖరి అవలంబిస్తారనుకోవడం అవాస్తవికత అవుతుంది. కాని కేంద్రప్రభుత్వం యిందుకీవిషయంలో యింత ఔదార్యం చేయవలసివచ్చిందో అర్థంకాదు. విలువైన రెండు సంవత్సరాల కాలయాపన జరిగిపోయింది.

డాక్టర్ తేజ ఆంధ్రదేశంలోవుట్టి, పెరిగి వున్నతవిద్యకై అమెరికా, యూరప్ వెళ్ళి, అక్కడి పారిశ్రామిక వైజ్ఞానిక రంగాలలో ఎన్నదగిన వున్నతస్థానమందుకొన్న ప్రతిభాశాలి. నాలుగైదు సంవత్సరాలక్రితం అయనదృష్టి మాతృదేశంపైకి మళ్ళింది. స్వదేశానికివచ్చి పండిత నెహ్రూను ఇతర నాయకులను కలుసుకొని దేశ పారిశ్రామికాభ్యుదయంలో తాను నిర్వహించగల పాత్రనురించిన్నీ, తన మనోగతభావాల గురించిన్నీ చర్చించారు. అనాడు ఈనాడు కూడా మనదేశానికి యితర అభివృద్ధిచెందుతున్న దేశాలవలెనే బాగాపీడిస్తున్న సమస్య విదేశీమారకం కొరత. ఈ కొరత త్వరగా తిరేవిధంగా తన పథకాన్ని డాక్టర్ తేజ రూపొందించారు. మనదేశం ప్రతినంవత్సరం, నరుకుల దిగుమతులు ఎగుమతుల రవాణాకై కోట్లరూపాయలు విదేశీ మారకంలో విదేశీ ఓడల కంపెనీలకు చెల్లిస్తుంది. మన ఓడలే, పెద్దవివుంటే, యిందులో కొంతభాగం తగ్గడమేగాక, ఇతరదేశాల నరుకులనుకూడా రవాణాచేసి విదేశీ మారకాన్ని ఆర్జించగలవు. ఈ దృష్టితో జయంతి షిప్పింగ్ కార్పొరేషన్ను డాక్టర్ తేజ ప్రారంభించారు. స్వర్గీయ ప్రధాని నెహ్రూ ఈ పథకానికి తమ ఆమోదాన్ని తెలపడమేగాక అన్నివిధాల భారత ప్రభుత్వ సహాయాన్ని మద్దతును లభింప జేశారు. అప్పటికే మనదేశంలో మార్వాడీ గుజరాతీ పారిశ్రామికవేత్తలు, తేజ గారిని ప్రోత్సహిస్తున్నందుకు భారతప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికీ అవకాశం లభించినప్పుడల్లా ఒకరాయి విసుర్తూ వుంటారు. కాని కార్యక్రమం ప్రకారం జయంతి షిప్పింగ్ కార్పొరేషను పెద్దపెద్ద ఓడలను, ముఖ్యంగా భారీఆయిల్ టాంకర్లను, సేకరించి, ఈనాడుదేశంలో అన్ని షిప్పింగ్ కంపెనీలకంటే పెద్దసంస్థగా అవతరించవచేసారు. మూడనాలుగుసంవత్సరాల స్వల్పకాలంలోనే ఇంత పెద్దసంస్థను, రూ. 32 కోట్లు విలువచేసే షిప్పింగ్ సంస్థను, ఏర్పాటుచేసి డాక్టర్ తేజ అయన శక్తిసామర్థ్యాలను చిత్తశుద్ధిని శంకించిన వారికీ, అవహేళ్యం చేసినవారికీ తగు సమాధానమిచ్చారు.

ఆంధ్రదేశ పారిశ్రామికాభ్యుదయానికి కూడా వారుచేస్తున్న సేవ ఇప్పటికీ అభినందించదగినది. వారి కారణంగానే, మరుగు పడిపోయిన రివల్డింగ్ పోర్టుకంపెనీ పునరుద్ధరింపబడింది. ఒకటి రెండునెలలలో ప్రఖ్యాత ప్రెంగ్ రేనాల్డ్సుకంపెనీ వరఫరాచేస్తున్న పరికరాలతో ఈ ఫ్యాక్టరీ హైదరాబాదులో నెలకొని పనిప్రారంభిస్తుంది. ఇది చాలా కీలకమైన పరిశ్రమ. దేశరక్షణ పరిశ్రమల్లోను, ఆటోమోబైల్ పరిశ్రమలకూ, ఇది ఎంతో తోడ్పడుతుంది. గత శుక్రవారం వారు మరొక మహత్తరమైన ప్రకటనచేశారు. ఓడల ఇంజన్ల తయారీకి ఒకకారీ పరిశ్రమను హైదరాబాదులో నెలకొల్పాలనే తమ సంకల్పాన్ని అయన వెల్లడించారు. అప్పుడే రెండేళ్లనుంది ఈపథకం పై తాము పరికీలన మొదలైనవి జరుపుతున్నామనీ,తగు ప్రగతిని త్వరలోనే సాధిస్తామనీ డాక్టర్ తేజ చెప్పారు.

——

ఒంగోలు

(మొదటి పేజీకొరవ)

పేటను ఎన్నికచేస్తే అంధ్రకేసరి ప్రకాశవంతులుగారికి అవకాశం దొరికినవ్వడల్లా శ్రద్ధాంజలిమటిస్తుంటారుకాని, పవిత్రజ్ఞాపకానికి గౌరవంచేకూర్చినట్లు కాదనిమాత్రం మనవిచేస్తున్నాను. జిల్లాకేంద్రంగా అన్ని విధాల అర్హమైన ఒంగోలును నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను.

ధర్మబద్ధమైన నిర్ణయానికి దోహదమివ్వండి!

ఒంగోలు న్యాయవాది శ్రీ ఐత్తుల సత్యనారాయణ ఎం. పీ., ఎల్ ఎల్. బి గారిలా ప్రకటిస్తున్నారు.

కొత్తజిల్లా కు నరసారావుపేటను కేంద్రంచేయాలని ముఖ్యమంత్రిగారు వూనికతో వున్నారని, అ వుద్దేశ్యంతోనే ముఖ్యమైన కొన్ని ప్రభుత్వకార్యాలయాలను నరసారావుపేటలో ఏర్పాటు చేస్తున్నారని వినికిడి. ఇది నిజమైతే ఇంతకంటే ఘోరమైన విషయం యింకొకటుండదు.

కొత్తజిల్లా ఏర్పడాలనే అందోళన గుంటూరుజిల్లాలోని దక్షిణప్రాంతియుల, నెల్లూరు జిల్లాలోని ఉత్తరప్రాంతీయుల యిబ్బందులవివారణకై జరుగుతోంది. గుంటూరుకు పాతికమైళ్ళలోవున్న నరసారావుపేట జిల్లాకేంద్రమైతే ప్రె ప్రాంతీయుల యిబ్బందులు ఏ విధంగానూ నివారింపబడకపోగా, యింకా అధికంకాగలవు.

పార్టీభేదాలు, వర్గభేదాలు విస్మరించి ప్రజానాయకులందరూ ఒంగోలు కేంద్రం విషయంలో ఎట్టి మార్పు జరగకుండా మాడాలి. ప్రాంతీయాభిమానాల ప్రవక్తిగాక, ప్రజాసౌకర్యమే ప్రాధాన్యం వహించాలి. ధైర్యసాహసాలకు పేరుప్రఖ్యాతులు వహించిన నెల్లూరుజిల్లా నాయకులు ఈ విషయంలో ప్రజలపక్షం వహించి ధర్మబద్ధమైన నిర్ణయానికి దోహదంచేయాలి.

ఈ కార్యనిర్వహణలో నాయకులే మాత్రం వెనుకంజవేసినా ప్రజలు శాంతియుతమైన వుద్యమానికి సంసిద్ధులుకాక తప్పదు. దేశంవున్న ఈ అత్యవసర పరిస్థితిలో యిలాంటివాటి అవసరం లేకుండా, న్యాయమైన నిర్ణయంతో, నివారించాలి.

——

హైదరాబాదులేఖ

(మొదటి పేజీ కొరవ)

వున్న పర్యంతో అసంతృప్తిచెందిన కాంగ్రెసువాదులందరూ ఏకంకావడానికి పిలుపుగా కావించవచ్చు నని అనుకుంటాను. వీరందరి సమీకరణకు జరిగే ప్రయత్నాలతో యిటీవల మైసూరులో ముఖ్యమంత్రి సుబ్రహ్మణ్యంగారి నాయకత్వాన కాంగ్రెసు నుంది విడిపోవడం, కొత్తపార్టీ పెట్టుకొనడం బలవత్తరమైన ప్రేరణనిచ్చింది. మైసూరులోవలెనే అంధ్రలోకూడా అసంతృప్తిచెందిన కాంగ్రెసువాదులందరి సదస్సు ఒకటి శ్వరలో జరగనచ్చును. అయితే ఈ విషయం యింకా విస్పష్టరూపం దాల్చవలసివుంది దీనికి మరికొంతకాలం పట్టవచ్చును. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నకొలది యిలాంటి దోరణి హెచ్చు అవుతూవుంటుంది. ఇది సహజమే. కాని అసంతృప్తిచెందినవారంతా ఐక్యంకావడం ప్రజల్లో తమ బలాన్ని చూపుకొనడానికి సమష్టి కృషిచేయడం సాధారణంగా జరగదు. ఈసారిమాత్రం ముందుగానే మేల్కొని సమైక్యమయే ప్రయత్నం చేస్తున్నారు. ఇదెంతవరకు విజయవంతమవుతుందో యిప్పుడే చెప్పలేము.

జినవాణి

(9 వ పేజీకొరవ)

హితుడు, ఆదరణీయుడు, ఆదర్శపురుషుడు అయిన గోరాయే ఆస్తిక్యుడు!

— చుం. జ.

సంపత్తిదానం, శ్రమదానం

ఆచార్య వినోబాభావే సంపత్తిదానం-శ్రమదానం అని ప్రబోధిస్తూవుంటే, అర్థం చేసుకున్నవారు అల్పసంఖ్యాకులు; హేళన చేసినవారు అత్యధికసంఖ్యాకులు.

నన్నపరెడ్డి కృష్ణారెడ్డి కథ, గుండా లమ్మపాళెం శ్రమదానం (చూ. 'జమీందారైతు' 30-4-65) వినోబాజీ అడుగుజాడల్లో నడిచి ప్రబోధంచేసినమాబోంటురు మహాదానందాన్ని కలిగించినవి.

— ఒక సర్వోదయ కార్యకర్త.

కాలం మారింది -
మీరూ మారండి

అధునాతనమైన అన్నివిధముల వస్త్రములు మీరు లభించగలవు. మీరు చూడని డిజయినులు, కోరిన రకములు కలవు - దయచేసి విచ్చేయండి.

ఫ్యాన్సీ సిల్క్ హౌస్

(SILK & CLOTH MERCHANTS)

(కృష్ణా అండ్ కో. ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు

నిర్మల కాఫీపొడి

* * *

2-4-65 తేది మొదలు 22-5-65 తేది వరకు

కూపను బహుమతులు

* * *

స్కీము : 22-5-65 తేదితో ముగింపు

గనుక 23-5-65 తేదినుండి మా కాఫీపొడిలో కూపన్లు ఉంచబడవు 22-5-65 తేది వరకు మీ వద్ద యున్న కూపన్లు మావద్ద మార్చుకొని కాఫీఫిల్టరు పొందవచ్చును.

మా శ్రేష్ఠమైన కాఫీపొడి - మీ ఎదుటనే తయారు చేయించి యివ్వగలము.

మా రెడ్‌లేబిల్ "డీలక్స్" వక్కపొడిని మరువకండి.

—— ఇట్లు ——

నిర్మల కాఫీవర్క్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

Edited, printed and published by N. SreeRamamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P)